


www.aksharamtelugudaily.com

సుప్రభ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 1 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 316 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నేడు శాసనసభకు కేసీఆర్



**హైదరాబాద్, జనవరి 31**

బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభకు చేరుకోనున్నారు. ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో కేసీఆర్ పూజలు చేయనున్నారు. అనంతరం సభాపతి గడ్డం ప్రసాద్ సమక్షంలో కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్నారు. తుంటికి ఆపరేషన్ కావడంతో డాక్టర్ల సూచన మేరకు కేసీఆర్ గత కొంతకాలంగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల కర్ర సాయంతో నడవగలుగుతున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానించారు.

# ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ..

**నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం**
**త్వరలోనే నోటిఫికేషన్.. ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం**
**నిరుద్యోగులకు ఇచ్చినమాట నిలబెట్టుకుంటాం**
**టీఎస్‌పీఎస్సీని ఇప్పటికే ప్రక్షాళన చేశాం**
**కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా కూడా దండగే**
**కవితకు ఉద్యోగం లేకుంటే 'ఎమ్మెల్సీ' ఇచ్చారు**
**నిరుద్యోగులకు ఉద్యోగాలను విస్మరించారు**
**స్టాఫ్‌నర్సులకు ప్రభుత్వం ఉద్యోగాలివ్వడాన్ని ప్రశ్నిస్తున్న హరీశ్‌రావుకు గడ్డిపెట్టాలి**
**కేసీఆర్ కుటుంబ సభ్యుల ఉద్యోగాలు తీశారు**
**గ్రేటర్ హైదరాబాద్ ట్రాఫిక్‌పై సీఎం సమీక్ష**

**హైదరాబాద్, జనవరి 31 (అక్షరం న్యూస్):**

త్వరలోనే 15 వేల పోలీసు ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేపట్టామని, అందులో భాగంగా కొత్తగా చైర్మన్‌ను, సభ్యులను నియమించామని తెలిపారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుందని, ముఖ్యమంత్రిగా వారికి భరోసా ఇస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా నియమితులైన 6,956 మంది స్టాఫ్‌నర్సులకు బుధవారం ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలను అందించే కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గత కేసీఆర్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "గత ప్రభుత్వం వారి కుటుంబసభ్యుల ఉద్యోగాల గురించే ఆలోచించింది. 2019 ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ కుమార్తె కవితను అక్కడి ప్రజలు ఓడిస్తే.. ఉద్యోగంలేని కవితకు కేసీఆర్ వెంటనే ఎమ్మెల్సీ ఉద్యోగమిచ్చారు. అంతే తప్ప.. మీ నర్స్ ఉద్యోగాల గురించి ఏమాత్రం ఆలోచించలేదు" అని రేవంత్ విమర్శించారు. నిత్యం కొడుకు, కూతురు, మేనల్లుడి ఉద్యోగాల గురించే కేసీఆర్ ఆలోచించేవారని ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 6,956 మంది నర్సులకు ఉద్యోగాలిస్తే కనీసం వారిని ఆశీర్వదించాలన్న సోయి కూడా కేసీఆర్‌కు లేదని మండిపడ్డారు. కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా కూడా దండగేనన్నారు. కేసీఆర్ అల్లుడు హరీశ్‌రావు ఎన్ని ఉద్యోగాలిచ్చారంటూ అడుగుతున్నారని, ఇచ్చే ఉద్యోగాలు కనిపించడంలేదా? అని ప్రశ్నించారు. నర్సులకు ఉద్యోగాలిస్తుంటే ఎందుకిస్తున్నారని హరీశ్‌రావు మాట్లాడుతున్నాడని, ఆయనకు గడ్డి పెట్టాలని వ్యాఖ్యానించారు. ఉద్యోగాలిచ్చే తమ ప్రభుత్వంపై హరీశ్‌రావు శాపనార్థాలు పెడుతున్నారని, ఆయన వంకరబుద్ధి ఎలా ఉందో అందరూ గమనించాలని అన్నారు. ఫాంహౌసలో పడుకుని ఇంతమంది నర్సులకు ఉద్యోగాలిస్తున్న ఆనందాన్ని చూసి కుళ్లుకున్నా, ఏడ్చినా, పెడబొబ్బలు పెట్టినా తమకేం కాదని పరోక్షంగా కేసీఆర్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు.

**ఆ సంతోషం కనిపించాలనే..**

డిసెంబరు 7న తమ ప్రభుత్వం ఏర్పడగానే ఎల్బీ స్టేడియంలోనే ప్రమాణం చేశామని, ఆ రోజు తాము, తమ కుటుంబ సభ్యులంతా ఎంతో సంతోషంగా ఉన్నామని సీఎం రేవంత్ తెలిపారు. అదే సంతోషం కొత్తగా నియమితులైన నర్సులు, వారి కుటుంబ సభ్యుల్లోనూ కనిపించాలనే ఉద్దేశంతోనే ఎల్బీ స్టేడియంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. తమకు మంత్రులు, సీఎంగా ఉద్యోగాలు రాగానే ఊరికే కూర్చోలేదని, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన గురించి ఆలోచించామని అన్నారు. నిరుద్యోగుల కళ్లలో ఆనందాన్ని చూసేందుకు రోజుకు 16, 17 గంటలపాటు కష్టపడుతున్నామచి చెప్పారు. రాష్ట్ర విభజనకు ముందు ఉద్యోగాల కోసం వేలాదిమంది పోరాటం చేసి అమరులయ్యారని గుర్తు చేశారు. తీరా తెలంగాణ ఏర్పడ్డ తర్వాత గత సర్కారు పదేళ్లపాటు ఉద్యోగాల కోసం ప్రశ్నిస్తే పోలీసులతో అణిచివేసిందని ఆరోపించారు. "మీ ఉద్యోగాల గురించి గత ప్రభుత్వం ఆలోచన చేయకపోవడం వల్లే... మీరంతా కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల ఉద్యోగాలను ఊడగొట్టారు. ఆరోగ్య తెలంగాణ సాధనకు నర్సులు కృషి చేయాలి. రోగులకు డాటర్స్ మీరే.. డాక్టర్స్ మీరే" అని రేవంత్ అన్నారు. కొత్తగా నియమితులైన స్టాఫ్‌నర్సులకు అభినందనలు తెలిపారు.

**నిరుద్యోగుల కలల్ని నిజం చేస్తున్నాం..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. నిరుద్యోగుల కలల్ని నిజం చేసేందుకు తొలి అడుగులో భాగంగా నర్సులకు ఉద్యోగాలిచ్చిందని తెలిపారు. త్వరలో వైద్య ఆరోగ్యశాఖలో మరో 5వేల ఉద్యోగాల భర్తీకి అధికార యంత్రాగమంతా కసరత్తు చేస్తోందన్నారు. అంతకుముందు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. పసిపాప నుంచి చివరిశ్వాస వరకు వెంటే ఉండి సేవలందించేది నర్సులేనన్నారు. ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ జాబ్ క్యాలండర్ ద్వారా భర్తీ చేస్తామని ప్రకటించారు. కొత్తగా నియమితులైన స్టాఫ్‌నర్సులలో 88శాతం మహిళలేనని, అందులోనూ 84 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలేనని తెలిపారు. గతంలో మాదిరిగా లీకులు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అనంతరం వేదికపై వివిధ జిల్లాలకు చెందిన 18 మందికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాలను అందజేశారు. కొత్తగా నియమితులైన నర్సులతో నర్సింగ్ డైరెక్టర్ విద్యుల్లత వేదికపైనుంచే ప్రమాణం చేయించారు. కాగా, వారంతా తమ నియామక పత్రాలను తీసుకునేందుకు స్టేడియం ప్రాంగణంలో 74 స్టాల్స్‌ను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఏర్పాటు చేశారు. బుధవారం రాత్రి వరకు అందరికీ అపాయింట్‌మెంట్ లెటర్స్ అందేలా చర్యలు తీసుకున్నారు.



## పంచాయతీ ఎన్నికలు జరపలేదేం?..

**రాష్ట్ర ప్రభుత్వం, ఈసీకి హైకోర్టు నోటీసులు**
**ప్రభుత్వానికి లోబడి ఎన్నికల సంఘం శైలి**
**కనీసం ఓటర్ల జాబితానైనా సిద్ధం చేయలేదు**
**ధర్మాసనం ముందు పిటిషనర్ల వాదనలు**

**హైదరాబాద్, జనవరి 31 (అక్షరం న్యూస్):**

నిర్దిష్ట ఐదేండ్ల పదవీకాలం ముగిసేలోగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ఎందుకు నిర్వహించలేదో తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎన్నికలు నిర్వహించకపోవటంపై సమగ్ర వివరాలతో కౌంటర్ పిటిషన్లు దాఖ లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, ఈసీని ఆదేశించింది. సర్పంచుల పదవీకాలం ముగిసిపోతున్నా ఆ పదవులకు ఎన్నికలు నిర్వహించకపోవటాన్ని తప్పుపడుతూ జనగామ జిల్లా కాంచనపల్లి, చెంగెర్ల, నిర్మల జిల్లా తల్వాడ, కరీంనగర్ జిల్లా నిజాయతీగూడెం సర్పంచులు విజయవేణుగోపాల్, అనిల్‌కుమార్, మురళీధర్ ఇతరులు దాఖలు చేసిన వ్యాజ్యాలపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కే శరత్ బుధవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ, పంచాయతీలకు 2019 జనవరిలో ఎన్నికలు జరిగాయని, వీరి పదవీకాలం బుధవారంతో ముగిసిందని తెలిపారు.

పదవీకాలం ముగిసేనాటికి ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాం గం నిర్దేశించినా, పంచాయతీరాజ్ చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల సంఘం కూడా సజావుగా పనిచేయటం లేదని, ప్రభుత్వానికి లోబడి వ్యవహరిస్తున్నదని వెల్లడించారు. సర్పంచుల పదవీకాలం ముగియటానికి ఆర్నెల్ల ముందే ఎన్నికల నిర్వహణకు ఈసీ చర్యలు చేపట్టాలని, కనీసం ఓటర్ల జాబితానైనా సిద్ధం చేసి ఉండాల్సిందని వివరించారు. గురువారం నుంచి పంచాయతీలు ప్రత్యేకాధికారుల పాలనలోకి వెళ్తున్నాయని, దీన్ని అడ్డుకోవాలని కోరారు. ఎన్నికలు నిర్వహించే వరకు ప్రస్తుత సర్పంచులనే కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని విన్నవించారు. వాదనల అనంతరం సర్పంచుల పదవీ కాలాన్ని పొడిగించేందుకు హైకోర్టు నిరాకరించింది. ఎన్నికల నిర్వహణకు తీసుకునే చర్యలను వివరించాలని ప్రతివాదులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్, రాష్ట్ర ఎన్నికల సంఘం, ఆయా జిల్లా కలెక్టర్లకు నోటీసులు జారీ చేస్తూ విచారణను 4 వారాలకు వాయిదా వేసింది.



## రేపటి నుంచి పంచాయతీల్లో 'ప్రత్యేక' పాలన




**హైదరాబాద్, జనవరి 31 (అక్షరం న్యూస్):**

రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శుక్రవారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన అమలులోకి రానున్నది. గురువారంతో సర్పంచుల పదవీకాలం ముగియనుండటంతో ప్రభుత్వం రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. శుక్రవారమే బాధ్యతలు స్వీకరించాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నది. ఆయా మండలాల్లోని ఎంపీడీవో, తహసీల్దార్, ఎంపీవో, డీటీ, ఆర్ఐ, ఇంజినీర్లు, ఇతర గెజిటెడ్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా ఉన్నతాధికారులు నియమించారు. గురువారం సాయంత్రమే సర్పంచుల ఆధీనంలో ఉన్న డిజిటల్ కీలు, చెక్కులు, ఇతర రికార్డులన్నంటినీ స్వాధీనం చేసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. రికార్డుల స్వాధీనంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీవ్రవని హెచ్చరించారు. ప్రత్యేక అధికారికి, కార్యదర్శికి ప్రభుత్వం జాయింట్ చెక్ పవర్ అవకాశం కల్పించింది. డిజిటల్ కీకి స్పెషల్ ఆఫీసర్ అధీకృత అధికారిగా వ్యవహరిస్తారు. డిజిటల్ కీ, చెక్కులు, రికార్డుల్లో ఏదైనా సమస్య తలెత్తితే కార్యదర్శిదే బాధ్యత అని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ఇక నుంచి గ్రామ పంచాయతీలలో డ్రా చేసే నిధులన్నింటినీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో 2011 నుంచి 2013 వరకు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 2018లో పంచాయతీలు స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఉన్నాయి.

## ఒకే ఠాణాలో 85 మంది బదిలీ

**పంజాగుట్ట స్టేషన్‌లో పోలీసులపై వేటు**
**హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సంచలన నిర్ణయం**
**ఇంతమందికి స్థానచలనం దేశంలో ఇదే మొదటిసారి**
**నాడు దేశంలోనే అత్యుత్తమం.. నేడు వివాదాల నిలయ**
**బదిలీ అయిన అందరినీ కార్‌కు అటాచ్ చేసిన సీపీ**

**హైదరాబాద్, జనవరి 31 (అక్షరం న్యూస్):**

దేశంలోనే రెండో అత్యుత్తమ పోలీస్‌స్టేషన్‌గా గుర్తింపు పొందిన పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ నేడు అవినీతి, అక్రమాలు, నిర్లక్ష్యానికి అడ్డగా మారింది. దీనిని గుర్తించిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఠాణాలోని 85 మంది సిబ్బందిని మూకుమ్మడిగా కార్ (సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ ) హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ బుధవారం సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆ వెంటనే వేర్వేరు పోలీస్‌స్టేషన్ల నుంచి వివిధ స్థాయిల సిబ్బంది 82 మందిని పంజాగుట్ట పీఎస్‌కు బదిలీ చేశారు.
పంజాగుట్ట ఠాణాలో మొత్తం 130 మంది సిబ్బంది ఉన్నారు, వీరిలో ఒకేసారి 85 మందిపై బదిలీ వేటు పడడం దేశంలోనే మొట్టమొదటి సారి అని పోలీస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. డిసెంబర్ 23న రాత్రి బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కొడుకు రహీల్ ప్రజాభవన్ వద్ద బారికేడ్లపైకి దూసుకెళ్లి ప్రమాదానికి కారకుడయ్యాడు. ఈ ఘటనను కప్పిపుచ్చుతూ ఆ ప్రమాదానికి కారకుడు రహీల్‌కు బదులుగా అతని డ్రైవర్ కారకుడంటూ అప్పటి ఇన్‌స్పెక్టర్ ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చారు. ఇన్‌స్పెక్టర్ ఉద్దేశపూర్వకంగానే రహీల్‌ను తప్పించి విదేశాలకు పారిపోవడానికి కారకుడయ్యాడని దర్యాప్తులో తేలడంతో అతడిని సస్పెండ్ చేశారు. ఈ ఘటనలో బోధన్ ఇన్‌స్పెక్టర్‌ను కూడా అరెస్ట్ చేశారు. ఈ క్రమంలోనే పంజాగుట్ట ఠాణాలో పనిచేస్తున్న సిబ్బంది విధి నిర్వాహణ, వారి వ్యవహారాలపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులు అంతర్గతంగా విచారణ జరిపారు. ఇందులో సిబ్బంది అవినీతి అక్రమాలు, నిర్లక్ష్యంపై సీపీకి నివేదిక అందించారు. దీంతో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఒకేసారి భారీ ఎత్తున్న సిబ్బందిని కార్ హెడ్ క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారగా అవినీతి అధికారుల గుండెల్లో గుబులు పుట్టించింది.



# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి

**..అనంతరం బాధితుల నుంచి వినతుల స్వీకరణ**
**.వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశం.**

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 31/ అక్షరంన్యూస్:/ తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కూసుమంచి నేలకొండపల్లి మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి పథక లబ్ధిదారులకు బుధవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి పథకం కింద 43 మంది లబ్ధిదారులకు రూ. 1,00,116ల చొప్పున చెక్కులను అందజేసినట్లు అన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ చేపట్టి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నేలకొండపల్లి మండలం చెరువుమాధారం గ్రామానికి చెందిన రైతులు 110 ఎకరాల్లో అంకుర్ వరి విత్తనాలు సాగుకు విత్తనాలు నాటగ 60 రోజుల్లోనే ఈనిందని న్యాయం చేయాలని రైతులు మంత్రిని కోరగా వ్యవసాయ శాఖ జెడి తో ఫోన్లో మాట్లాడారు. విచారణ చేసి కంపెనీపై చర్యలు తీసుకోవాలని రైతులకు నష్టపరిహారం అందించేలా చూడాలని నకిలీ నాసిరకం విత్తనాలు ఇస్తే పిడి యాక్ట్ పెట్టాలని ఆదేశించారు. సర్వే పరీక్ష ఉత్తీర్ణత పొందిన ప్రయివేటు సర్వేయర్లకు తగు పరీక్ష చేపట్టి, లైసెన్స్ ఇవ్వాలని జెడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ను మంత్రి ఆదేశించారు. సదరం సర్టిఫికెట్ కొరకు దరఖాస్తుదారులు రాగా సదరం క్యాంపు చేపట్టి వైకల్యం ఉన్న వారికి సర్టిఫికెట్ అందజేయాలని మంత్రి సూచించారు. నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామం చెరువు శిఖం పట్టా భూముల సమస్యను సర్వే చేసి పరిష్కరించాలన్నారు. కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో ఖబరస్థాన్ కి ప్రహారి గోడ 2 విద్యుత్ స్తంభాలు అవసరమున్నట్లు వీటికై చర్యలు తీసుకోవాలన్నారు. 11కెవి 22కెవిలకు షిఫ్టింగ్ నిమిత్తం విద్యుత్ శాఖ అధికారులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. తిరుమలాయపాలెం మండలం కేశవాపురం గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా కు సంబంధించి, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ, దేవాదాయ భూమి ఒక్క గజాన్ని



వదిలే ప్రసక్తి లేదని ఫెన్సింగ్, రక్షణ ఏర్పాట్లు చేసి అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

అనంతరం తీర్థాల కూసుమంచి శివాలయం జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని, త్రాగునీటికీ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జాతరలకు వచ్చే రహదారుల ప్యాచ్ వర్క్ పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. గత జాతరల కంటే మంచిగా, ఎలాంటి లోతుపాట్లు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఆర్ అండ్ బి ఇఇ కె. శ్యామప్రసాద్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ సులోచన, ఎడి ఫిషరీస్ ఆంజనేయ స్వామి మిషన్ భగీరథ ఈఈ వాణిశ్రీ వ్యవసాయ, విద్యుత్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓట్లు నమోదు చేసుకోవాలి.

**సిపిఐ కామంచికల్ సహాయ శాఖ కార్యదర్శి పల్లె నరసింహారావు.**



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 31 /అక్షరం న్యూస్ :/**
శాసనమండలికి నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్ట భద్రుల నియోజకవర్గం నుంచి త్వరలో జరగనున్న ఎన్నికల కోసం పట్టభద్రులు తమ ఓట్లను నమోదు చేసుకోవాల్సిందిగా కామంచికల్ సిపిఐ సహాయ కార్యదర్శి ఎస్ఎంసి మాజీ చైర్మన్ పల్లె నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదైనా డిగ్రీ పూర్తి చేసి మూడు సంవత్సరాలు పూర్తయిన వారందరూ తప్పనిసరిగా ఓట్లు నమోదు చేసుకోవాలని తెలిపారు ఇంత ముందు ఓట్లు వేసిన వారందరూ కూడా మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఆరో తేదీ లోపు తమ పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం లక్ష్యసాధన దిశగా ప్రభుత్వం పని చేస్తుంది- మంత్రి పొంగులేటి



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 31 / అక్షరం న్యూస్ :/**
ఎన్నికల ముందు ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రజలు ఆశించారని ఆ దిశగానే ప్రభుత్వం పనిచేస్తుందని ఎన్నికల్లో రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామం నుంచి అత్యధిక మెజార్టీ ఇవ్వడం సంతోషకరమని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం తెల్దారుపల్లి లో తమ్మినేని కృష్ణయ్యకు నివాళులర్పించి గ్రామంలో నిర్మించిన కాంగ్రెస్ దిమ్మెను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీల్లో మరో రెండు పథకాలను మరికొద్ది రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదే అన్నారు. రాబోయే రెండు నెలల్లో కూడా పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని రాహుల్ గాంధీని ప్రధాని చేయవలసిన అవసరం మన పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు రాయల నాగేశ్వరరావు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి గ్రామ ఎంపీటీసీ తమ్మినేని మంగతాయమ్మ మది మల్లారెడ్డి బండి జగదీష్ తమ్మినేని నవీన్ తమ్మినేని కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన...



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 31 /అక్షరం న్యూస్ :/**
రఘునాథపాలెం మండలంలోని కోటపాడు రఘునాథపాలెం గణేశ్వరం ఎన్ వి బంజారా మూలకూడా మంచు కొండ గ్రామాలకు సంబంధించిన బీటీ రోడ్డుల నిర్మాణానికి గ్రామ సర్పంచులు శంకుస్థాపన చేశారు . ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల కాంగ్రెస్ ఇంచార్జి మూడవ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ ఎంపీపీ భూక్య గౌరీ గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

# అక్షరం ఎఫెక్ట్

**- ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రచురితమైన కథనానికి స్పందన**
**- కూల్చివేతలు చేపట్టిన అధికారులు**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 31/ అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ మండల పరిధిలో ప్రభుత్వ భూముల్లో నిర్మించిన నిర్మాణాలపై అక్షరం దినపత్రికలో ప్రభుత్వ భూమిని కాపాడండి అనే శీర్షిక ప్రచురితమైంది. దీంతో ఈ కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు టీఎన్జీవో కాలనీలోని సర్వే నెంబర్ 156/1 ప్రభుత్వ భూమిలో నిర్మించిన రెండు ఇళ్లను కూల్చివేశారు. కాగా అక్కడ నిర్మించిన మరికొన్ని నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. తాహశీల్దార్ వేణుగోపాల్ ఆదేశాల మేరకు కూల్చివేతలు చేపట్టినట్లు ఆర్ఐ సునీత తెలిపారు. మిగిలిన మరికొన్ని నిర్మాణాలను సైతం కూల్చకపోవడంతో మరిన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని స్థానికులు పెదవి విరుస్తున్నారు.



## ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలి : నరేందర్‌బాబు

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 31/ అక్షరం న్యూస్ :**



అభ్యుదయ నగర్ కాలనీ ప్రధాన రహదారిపై ముఖ్యంగా ట్రై జంక్షన్ వద్ద వాహనాలు అతివేగంతో ప్రయాణిస్తుండటంతో తీవ్ర ప్రాణాపాయ స్థితి నెలకొందని, ఈ మేరకు సమస్య పరిష్కారానికి చర్య తీసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను సోషల్ వర్క్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రముఖ పర్యావరణ, సామాజిక వేత్త నరేందర్ బాబులు కోరారు. ఈ మేరకు కమిషనర్‌ను నరేందర్‌బాబు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొన్ని ప్రమాదాల్లో ప్రజలు తీవ్రంగా గాయపడ్డారన్నారు. అలాగే, అదే సమస్య డాన్ బాస్కో పాఠశాల ప్రధాన మార్గంలో ఉందన్నారు. ఎందుకంటే తల్లిదండ్రులు తమ పిల్లలను ఉదయం వేళల్లో వదిలి సాయంత్రం మళ్లీ తమ పిల్లలను తీసుకువెళతారన్నారు. వేగంగా వస్తున్న వాహనాల వల్ల ఈ రూట్లలో కూడా ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. వీలైనంత త్వరగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అభ్యర్థించినట్లు తెలిపారు. కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## నూతన ఇన్‌స్పెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపులి కిషన్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 31/ అక్షరం న్యూస్ :**
నూతనంగా నార్సింగి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జీ.హరికృష్ణరెడ్డి ఆధ్వర్యంలో పోలీసుస్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ పటిష్టంగా జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నార్సింగి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి పెద్దపులి కిషన్‌లు అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం వారు ఇన్‌స్పెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్సింగి పరిధిలో లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేకంగా చొరవ చూపాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు హరికృష్ణరెడ్డి సానుకూలంగా స్పందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గండయ్య, నాయకులు జీ.శ్రీనివాస్‌గౌడ్, మన్నె నరేందర్, ఆర్.స్వామి దాస్, సి.యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీలో పర్యటించిన టౌన్‌ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ నర్సింహ్మారెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 31/ అక్షరం న్యూస్ :**
నార్సింగి మున్సిపాలిటీలో టౌన్‌ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ నర్సింహ్మారెడ్డి పర్యటించారు. నిర్మాణంలో ఉన్న భవంతులను ఆయన పర్యటించారు. ఈ మేరకు నియమ నిబంధనలు ఎలా పాటిస్తున్నారో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బీ.సురేందర్‌రెడ్డి, అసిస్టెంట్ సిటి ప్లానర్ జీ.శ్రీధర్‌గౌడ్, టీపీఎస్ మణి హారిక తదితరులు పాల్గొన్నారు.

## వారాలను కలిసిన షీప్స్, గోట్స్ మాజీ చైర్మన్



జనగామ జిల్లా /రఘునాథపల్లి/ (అక్షరం న్యూస్) జనవరి 31 :
తెలంగాణ రాష్ట్ర షీప్స్,గోట్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.దూదిమెట్ల బాలరాజు యాదవ్ జనగామ జిల్లా పర్యటనలో భాగంగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు, రఘునాథ్పల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి భువనగిరి పార్లమెంట్ సీటు ఆశిస్తున్నట్లు మరియు జనగామ జిల్లా వివిధ నాయకుల మద్దతుగా కోరడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కానుగంటి ముత్తయ్య యాదవ్, కందుకూరి ప్రభాకర్, కొమ్ము రాజు, కాస భాస్కర్ యాదవ్, సింగరి ప్రశాంత్ యాదవ్, బొల్లా సంపత్ యాదవ్, కొండబోయిన రాజు యాదవ్, ఎల్లబోయిన ప్రసాద్, వెంకటేశ్వర్లు, సింగరి రాములు, జెరిపోతుల పర్శరాములు,మబ్బు కర్ణాకర్, సంజీవ్, కందుకూరి రాజు, అరుణ్, విజయ్, క్రాంతి, వర్ధన్, ఇమ్రాన్, పవన్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతా నిబంధనలు అందరూ తప్పని సరిగా పాటించాలి

**అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)బి.రాహుల్**



**మంచిర్యాలబ్యూరో,జనవరి31,(అక్షరం న్యూస్):**
రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణలో భద్రతా నిబంధనలు అందరు పాటించడం తప్పనిసరి అని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)బి.రాహుల్ అన్నారు.ఆ క్రమంలో చూస్తే..జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో బుధవారం రోడ్డు-భవనాల శాఖ అధికారులు,ఎం.వి.ఐ.లు,అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణలో తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..వాహనదారులు,పాదచారులు ప్రతి ఒక్కరు రోడ్డు నియమ, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.ప్రజలు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు అవగాహన కల్పించే విధంగా ఈ నెల15వ తేదీ నుంచి ఫిబ్రవరి14వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితమైన ప్రయాణం చేయవచ్చని,ప్రమాదాలకు గురయ్యే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు.రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారాఅవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,అనేక ప్రమాదాల నుండి రక్షిస్తుందని తెలిపారు.కారు నడిపే వారు,కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని,మొబైల్ మాట్లాడుతూ వాహనం నడుపరాదని,మద్యం సేవించి వాహనం నడుపరాదని వివరించారు.ప్రయాణికులను గమ్యస్థానానికి
చేరవేసే ఆటోలు, జీపులు ఇతర ప్రైవేట్ రవాణా వాహనాలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించు కోరాదని,వాహనదారులు రహదారులలో విధించిన వేగ పరిమితిని మించి అతి వేగంగా ప్రయాణం చేయరాదని, తప్పనిసరిగా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాలతో అనేక కుటుంబాలు రోడ్డున పడి ఆర్థికంగా చితికి పోతున్నాయని,ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రాణాలతో పాటు కుటుంబాన్ని కూడా కాపాడుకోవచ్చని తెలిపారు.ఆ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సదస్సు

**పట్టభద్రులు ఓటు నమోదును సద్వినియోగించుకోవాలి**
**తహశీల్దార్ సి.అంజయ్య**



**కొడకండ్ల,జనవరి31(అక్షరం న్యూస్):**
కొడకండ్ల మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం రోజున రానున్న రోజుల్లో జరుగబోవు వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సి.అంజయ్య మాట్లాడుతూ ప్రతీ ఒక్క పట్ట భద్రుడు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు.31-10-2020లోపు డిగ్రీ లేదా దానికి సమానమైన డిప్లొమా పూర్తి చేసిన వారు అర్హులని,పదవ తరగతి చదివి ఇంటర్ చదవకుండా నేరుగా డిగ్రీ చేసిన వారు అనర్హులని, మండలంలోని పలు విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులకు,పత్రిక విలేకరులకు,యువతకు,వివిధ పార్టీల నాయకులకు తదితరులకు సోషల్ మీడియా ద్వారా అవగాహన కలిగించాలని సూచించారు.కావున అర్హులైన పట్టభద్రులు దరఖాస్తు చివరి తేదీ 06-02-2024 వరకు మాత్రమే వున్నది కావున ఓటు నమోదును ఆన్లైన్లో కానీ,ఆఫ్ లైన్ లో నేరుగా ఫామ్18 పూరించి చేసుకోవాలని సూచించారు.కావున ఒరిజినల్ గ్రాడ్యుయేట్ సర్టిఫికేట్ ను సంబంధిత ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారికి వెరిఫికేషన్ లో భాగంగా అందజేయాలని సూచించారు. అదేవిధంగా ఎంపీడీఓ నాగ శేషాద్రి సూరి మాట్లాడుతూ ప్రతీ ఒక్క పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డి.టి చంద్రమోహన్,ఆర్ఐ శ్రీనివాస్, మండల అధికారులు,పలు విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు మరియు ఐసిడిఎస్ సూపర్ వైజర్ సరళ మరియు సీఆర్పీలు జ్ఞానానందం,బాలాజీ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేరరహిత గ్రామలుగా చేయడానికి ప్రజలు కృషి చేయాలి-ఎస్సై శ్వేత

వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పాత గూడూరు గ్రామంలో పోలీస్ కళా బృందం చే మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు,నివారణ పై అవగాహణ, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై శ్వేత మాట్లాడుతూ నేను సైతం అనే కార్యక్రమం ద్వారా పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ,యూత్ చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు.
గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామలుగా చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్వేత , గ్రామ సర్పంచ్, పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దమ్ మారో దమ్మ్మ్మ్....

## మాదక ద్రవ్యాల గుప్పిట్లో యువత
## పల్లెలకు పాకిన డ్రగ్స్ దందా




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),జనవరి 31, అక్షరం న్యూస్.**

యువతరాన్ని దారి మళ్ళించి జీవితాలను మత్తు దారిలో నడిపిస్తున్న చెడు అలవాట్ల లో మాదక ద్రవ్యాల వినియోగం అత్యంత హాని కర మైనది. మద్యపానం,గుట్కాలు,సిగరెట్ వంటి వ్యసనాల కంటే నల్లమందు, మార్ఫిన్, హెరాయిన్, చరస్, గంజాయి, కొకైన్, ఎన్నో రేట్లు తీవ్రమైన ప్రభవంతో శరీరాన్ని,మానసికంగా,బౌతికంగా,నష్ట పరుస్తాయి. ఒక సారి ఈ డ్రగ్స్ కు బానిసలైన వారు వీటిని సంపాదించుకోవడానికి ఎంతటి హీనతి హీన మైన నేరాలు చేయడానికి కూడ వెనుకాడరు.

ఇంతటి ప్రమాదకర డ్రగ్స్ వినియోగం విపరీతంగా పెరిగిపోతుండటంతో గొప్ప భవిష్యత్తున్న యువత వ్యసన పరులు గా మారి జీవితాలను దుర్భర స్థాయికు దిగ జార్చుకుంటున్నారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపట్టినప్పటికి రాష్ట్రం లో డ్రగ్స్ వ్యవహారాన్ని అరికట్టలేక పోతున్నారు. పైగా డ్రగ్స్ అమ్మేవారి సంఖ్య ఇంకా పెరిగి పోతుంది. గత ప్రభుత్వంలోని కొందరు నేతలు, అధికారులతో కలిసి తమ వాటా కోసం డ్రగ్స్ అమ్మే వారి తో ప్రత్యక్ష సంభందాలు పెట్టు కోవడం తో ఈ ధందా కు సెక్యూరిటి దొరికినట్లయ్యింది. గమనించాల్సిన విషయం ఏంటంటే ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఇంత ఊపు లేని ఈ డ్రగ్స్ వ్యాపారం తెలంగాణ కొత్త రాష్ట్రం ఏర్పడగానే ఒక్క సారిగా పెరిగి పోయింది. ఇంతకు ముందు కేవలం మహా నగరాలకే పరిమితమైన ఈ మత్తు వ్యాపారం రాష్ట్రం లోని చిన్న చిన్న గ్రామాలకు సైతం విస్తరించింది,ఇదొక ఆందోళన కర విషయం. ఇతర రాష్ట్రాల నుంచి నగరాలు, పట్టణాలు,దాటి గ్రామాల వరకు ఈ డ్రగ్స్ వ్యాపారం విస్తరించడం తో యువతకు చాలా సునాయాసంగా అందుబాటు లోకి వచ్చింది. నిరుద్యోగ కారణంగా నిరాశ,నిస్పృహలకు లోనై యువత గ్రామాల్లో సైతం డ్రగ్స్ అలవాటు పడుతున్నారు. యువతులు సైతం డ్రగ్స్ కు బానిసై జీవితాలను దుఖ మయం చేసుకుంటున్న సంఘటనలు సమాజం లో కనబడుతున్నాయి.పెద్ద నగరాల్లో ,పెద్ద పట్టణాల్లో, కాలేజీలు, మాల్స్, పబ్ లు, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద భిక్షాటన చేసే వారు కూడా డ్రగ్స్ అమ్ముతున్నారంటే, సమాజం లో డ్రగ్స్ ఎంత సునాయాసంగా అందుబాటు లోకి వచ్చాయో అర్థం చేసుకోవచ్చు. గత ప్రభుత్వ రాజకీయ నేతలు,పై హెూదా లో ఉన్నా అధికారులు, వారి సంభంధాల కారణంగానే డ్రగ్స్ ధందా పై కఠిన చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యాపారాన్ని కంట్రోల్ చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ చట్టాన్ని తెచ్చింది. దీని ప్రకారం గంజాయి వంటి పంటలు పండించేవారు, మత్తుమందుల వ్యాపారం చేసేవారు, ఈ ఉత్పత్తులను, కలిగివున్నవారు చట్టపరంగా శిక్షార్హులు.కఠిన చట్టాలు ఉన్నామాదక ద్రవ్యాల వ్యాపారాన్ని అడ్డుకోలేక పోవడం తో ఈ వ్యాపారుల మూలాలు ఎంత లోతుగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. అక్రమ సంపాదన కోసం మాదక ద్రవ్యాలను సమాజం లో వ్యాపింప చేస్తూ యువత భవిష్యత్తు,వారి జీవితాల తో చెలగాటమాడుతున్న ఈ స్మగ్లింగ్ గ్యాంగ్ ను అడ్డుకోవాలని వీరిని కూకటి వెళ్లతో పెకిలించి, మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దాలని ముఖ్య మంత్రి అధికారులకు ఆదేశాలిచ్చారు.అధికార యంత్రాంగం తమ భాద్యత ను నిర్వహిస్తుందని ఆశిద్దాం.

## ముస్తాబాద్‌పోలీస్ స్టేషన్‌లో "ఠాణా దివస్"ను..ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-31(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఈ నెల 6 తేదీ నా( మంగళవారం రోజున) నిర్వహించే ఠాణా దివస్ కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షించడంలో పోలీస్ శాఖ కీలకంగా వ్యవహరిస్తుందని,ప్రజా సమస్యల పరిష్కారమే ఇతివృత్తంగా క్షేత్ర స్థాయిలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని, ప్రజల నుండి స్వయంగా విన్నపాలు స్వీకరించి, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడం కోసం చేపట్టిన ఠాణా దివస్ కార్యక్రమంలో భాగంగా తేదీ (06/02-2024) మంగళవారం రోజున ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఉదయం 10:30 గంటల నుండి అందుబాటులో ఉండి మండల ప్రజల నుండి అర్జీలను స్వయంగా స్వీకరించి,దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులను,గ్రామాల్లో నెలకొన్న శాంతి భద్రతల సమస్యలను చట్టపరంగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు,ఫిర్యాదులను తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకో వలసిందిగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పదిలో విద్యార్థులు వంద శాతం ఉతీర్ణత సాధించేలా చూడాలి
## జిల్లా విద్యాధికారి



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-31(అక్షరం న్యూస్)**

ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడవలసిన బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులదేనని జిల్లా విద్యా అధికారి రమేష్ కుమార్ అన్నారు.ముస్తాబాద్ మండలంలోనీ ప్రభుత్వ ఉన్నత బాలుర బాలికల, పాఠశాలలనును , మోడల్ స్కూల్ నామాపూర్ లను బుధవారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులను సిలబస్ పై ప్రశ్నలు అడిగారు. బాలుర బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. మండలంలో పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు సీ గ్రేడ్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. నూతన భవనం మిగతా పనులు పూర్తి చేయించి త్వరలోనే ప్రారంభం అయ్యేలా సంబంధిత సి ఎస్ ఆర్ ఫౌండేషన్ వాళ్ళతో మాట్లాడతము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి రవీందర్ ఉపాధ్యాయులు, లక్ష్మన్, ఎల్లారెడ్డి తిరుపతి, బుచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**-విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి**
**-రవాణాకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఆర్టీసీ అధికారులు అదనపు బస్సులు ఏర్పాటు చేయాలి**
**-కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జనవరి 31/అక్షరం న్యూస్ :**

ఫిబ్రవరి 1వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విద్యార్థులతో పాటు ఒకేషనల్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని చెప్పారు. ఫిబ్రవరి 1వ తేది నుండి 15వ తేదీ వరకు జరుగనున్న ప్రాక్టికల్ పరీక్షలు ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు నిర్వాహణకు జిల్లాలో 61 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు నిర్వహణ తీరు పర్యవేక్షణకు ముగ్గురు సభ్యులతో జిల్లా పరీక్షల కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కమిటిలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనా రాణి కన్వీనర్ గాను, మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్డీ యూసఫ్, అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర అధ్యాపకులుగా పనిచేయుచున్న సుధాకర్ రెడ్డి సభ్యులుగా ఉన్నట్లు ఆమె తెలిపారు. మొదటి సంవత్సరంలో 2433 మంది ఓకేషనల్ విద్యార్థులు, ద్వితీయ ఇంటర్ విద్యార్థులు 5893 మంది, అలాగే రెండవ సంవత్సరం ఓకేషనల్ విద్యార్థులు 1935 మంది హాజరవుతున్నట్లు చెప్పారు. ఇంటర్ మొదటి సంవత్సరం అన్ని గ్రూపుల విద్యార్థులకు 16వ తేదీన ఆంగ్లంలో ప్రాక్టికల్ పరీక్ష ఉంటుందని ఆమె చెప్పారు. విద్యార్థులు చదివే కళాశాలల్లోనే ఆంగ్ల ప్రాక్టికల్ పరీక్ష ఉంటుందని, విద్యార్థులతో ఆంగ్లంలో మాట్లాడించడం, చదివించడం లాంటివి ఉంటాయని చెప్పారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పర్యావరణ విద్య పరీక్షను ఫిబ్రవరి 19న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థులు చదివే కళాశాలల్లోనే ఇవి ఉంటాయి. 2023-24 విద్యా సంవత్సరానికంటే ముందు ఇంటర్ లో చేరిన పాత విద్యార్థులకు నైతికత, మానవీయ విలువల పరీక్ష ఫిబ్రవరి 17వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుపుతారని చెప్పారు. విద్యార్థులు చదువుతున్న కళాశాలల్లోనే నిర్వహిస్తామన్నారు. పరీక్షలంటే ఒత్తిడి, భయం వంటి ఫోబియా ఉన్న ఉంటే రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన 14416 లేదా 1800914416 అనే టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసి మానసిక నిపుణుల సలహాలు, సూచనలు తీసుకునే సౌలభ్యం ప్రభుత్వం కల్పించినట్లు ఆమె చెప్పారు. వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇది పనిచే స్తుందని, రోజంతా సైకియాట్రిస్టు అందుబాటులో ఉంటారని, విద్యార్థులకు అమూల్యమైన సలహాలు, సూచనలు ఇస్తారని చెప్పారు. పరీక్షలకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయపు సిబ్బంది బిక్షం 9704661714, శివ కుమార్ 9346913069 నంబర్లుకు కాల్ చేయొచ్చు నని చెప్పారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలు చేరుకోవాలని ఆమె సూచించారు. రవాణాకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఆర్టీసీ అధికారులు అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రాక్టికల్ పరీక్షలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేపించాలని పంచాయతీ, మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు.

## బుధవారం సంతలో తూనికలు కొలతల శాఖ ఆకస్మిక తనిఖీలు



**రామగిరి పెద్దపెల్లి జిల్లా) జనవరి 31 అక్షరం న్యూస్:**

బుధవారం సెంటనరీ కాలనీలోనీ వారసంతలో జిల్లా తూనికలు కొలతలు శాఖ ఇన్స్పెక్టర్ కనపర్తి విశ్వేశ్వర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారసంతలో కూరగాయలు పండ్లు విక్రయించే వ్యాపారుల తరజులను తనకి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా బరువు కొలిచే యంత్రాలను ఉపయోగిస్తూ, కొలతలు అక్రమాలకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట అసిస్టెంట్ మల్లిఖార్జున్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి కలెక్టర్‌ను సన్మానించిన ఖేడ్ ఎమ్మెల్యే



**మెదక్ బ్యూరో/నారాయణఖేడ్/జనవరి 31( అక్షరం న్యూస్):**

నారాయణఖేడ్ నియోజకవర్గానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గారికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి బుధవారం నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రం ఐబీ ఘన స్వాగతం పలికి పూల బొకే శాలువాతో సన్మానం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి సోదరుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి అలాగే ఎమ్మెల్యే స్వగ్రామం పంచగామ గ్రామా%శీ%లో పంచాయతీ భవనం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి వారికి గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ. ఎంపీపీ తనయుడు రమేష్ చౌహాన్.ఎంపీటీసీ సరోజ విఠల్ మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి గ్రామం నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికినారు. నియోజకవర్గంలోని మొదటి గ్రామం పంచవమ్మ గ్రామానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ క్రాంతి స్థానిక సర్పంచ్ మాణిక్యమ్మ సరోజ విట్టల్ ఎంపిటిసి మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి పూల బొకే శాలువా వేసి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయతీ పాలక వర్గానికి ఆత్మీయ సన్మానం



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-31(అక్షరం న్యూస్)**

2019 నుండి 2024 వారికి సర్పంచ్ వార్డు సభ్యులు తమ పదవి కాలం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముస్తాబాద్ మండలము తుర్కపల్లి సర్పంచ్ కాశోల్లా పద్మ -దుర్గాప్రసాద్ అధ్యక్షుడు,ఉప సర్పంచ్ కృష్ణవేణి గౌడ్ - బాలకృష్ణ గౌడ్ , వార్డు సభ్యులు అంకని దుర్గవ్వ, అంకని మానస, మచ్చ రాజు,కాశోల్లా రామస్వామి,చింతకింది నర్సవ్వ,జెల్ల రాజు,కర్రోల్ల నర్సింలు ను శాలువా తో సన్మానించారు. పదవి కాలంలో సహాయము అందించి అభివృద్ధి కి తోడ్పాటు అందించిన తుర్కపల్లి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అని అన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి ఎంతగానో తోడ్పటు అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు అనంతరం సర్పంచ్ ని వార్డు సభ్యులు కార్యదర్శి శాలువ తో సత్కరించారు..ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి,స్కూల్ మేడం లు, అంగన్వాడీ టీచర్,ఆశ వర్కర్ గ్రామ ప్రజలు , గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గర్రేపల్లి లో వీడ్కోలు సమావేశం.



**సుల్తానాబాద్,( పెద్దపల్లి జిల్లా) జనవరి 31, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మండలం లోని గర్రేపల్లి గ్రామంలో ఎం.పీ.టీ.సీ, గ్రామస్థాయి అధికారుల ఆధ్వర్యంలో సర్పంచ్ వీరగొని సుజాత రమేష్ గౌడ్ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచి వీర గోని సుజాత రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఉన్న ఊరికి సేవ చేయడం గొప్ప వరంగా భావిస్తున్నానని, గ్రామాభివృద్ధికి సహకరించిన వారందరకీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో గర్రెపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకువెళ్లాలని కోరారు. గ్రామ సర్పంచి, ఉపసర్పంచి, వార్డు సభ్యులను కో ఆప్షన్ మెంబర్లను ఎం.పీ.టీ.సీ. పులి అనూష, సెక్రెటరీ ప్రశాంత్, కారో బార్ వెంకన్న, బిల్ కలెక్టర్ సందీప్, ఏ.ఎన్.ఎం.లు అంగన్వాడి ఆశ వర్కర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కుల సంఘాల నాయకులు,సింగిల్ విండో వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వర్కాపురం ఆంజనేయులు రజని సింగిల్ విండో మాజీ చైర్మన్ జిల్లా డైరెక్టర్ కల్లేపల్లి జానీ కుల పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 1.14 కేజీల గంజాయి పట్టివేత

**ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పై దాడి. నిందితుల ఫరారి**
**నిందితులపై గాంధారి పి ఎస్ లో కేసు నమోదు**

కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/జనవరి31/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలకేంద్రంలోని నెరల్ తండా లోగత రెండు రోజుల క్రితం నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ బృందం సీఐస్వప్న అధ్వర్యంలో పక్క సమాచారం మేరకు దా డి చేయగా1.14 కిలోల ఎండుగంజాయిని స్వాధీనం చేసుకునే క్రమంలో గంజాయిత రలిస్తున్న నిందితులు ఎన్ఫోర్స్మెంట్ సిబ్బం దిపై దాడిచేసి సినీ ఫక్కీలో వాహనంలో పా రిపోయారని ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ ముహ మ్మద్ షాకీర్ అహ్మద్ తెలిపారు.ఈ మేరకు గంజాయిని స్వాధీనం చేసుకుని పారిపో యిన నిందితులను ధరావత్ రవీందర్ ధ రావత్ బిచ్చ ధరావత్ మీరాబాయి బస్తీ జ నార్ధన్ లుగా గుర్తించి వారిపై గాంధారి పో లీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి నిందితుల నుండిస్వాధీనం చేసుకున్న గంజాయిని ఎ ల్లారెడ్డి ఎక్సైజ్ కార్యాలయానికి తరలించి నట్లు ఆయన తెలిపారు



## విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించిన ఎంఎల్ఏ మదన్ మోహన్

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 31/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి నియోజకవర్గం లోనినాగిరెడ్డిపేట్ మండలం బొల్లారం గ్రా మంలో బుధవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మ దన్ మోహన్ 1 కోటి 50 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన33/11కే వి విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు దీనితోపాటు లింగోజిపల్లి పోచమ్మ ఆల యానికి15 లక్షలరూపాయలనిధులతో మె టల్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నాగిరెడ్డిపేట్ మండలం మంచి వనరులున్న మండల మ ని ఇక్కడ వ్యవసాయం అద్భుతంగాఉం టుందని అన్నారు అందుకు అనుగుణంగా నే ప్రజలకు కావలసిన ప్రతి సౌకర్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తె లిపారు నాగిరెడ్డిపేట మండలంలో గల పో చారం ప్రాజెక్ట్ ను కూడా మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు.నియోజకవర్గం లోని ప్రతి ఒక్క గ్రామపంచాయతీకి కావల సిన నిధులు సమకూరుస్తానని తెలిప్పారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 120 కోట్ల నిధులు తీసుకుని వచ్చినట్లు ఆయన తెలి పారుఈ కార్యక్రమంలో స్థానిక జడ్పీటీసీ మనో హర్ రెడ్డి ఎంపీపీ రాజ్ దాస్ గ్రామ సర్పంచ్ వీణ ధనుంజయ్ ప్రజా ప్రతినిధు లు సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.



## మత్తు పదార్థాలు కలిగి ఉన్న వ్యక్తి అరెస్ట్

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 31/అక్షరం న్యూస్:**

కామారెడ్డి డి టీ ఎఫ్ ఎల్లా రెడ్డి ఎక్సైజ్ సిబ్బంది సంయుక్తంగా జరిపిన రూట్ వాచ్ లో అన్నసాగర్ శివారులోఅను మానాస్పదంగా కనిపించిన ఏరుపాజి మొ గుల గౌడ్ అనే వ్యక్తిని పట్టుకుని తనిఖీ చే యగా అతని వద్ద 0.460 కేజీల డైజోఫాం లాంటి మత్తు పదార్థాన్నిస్వాధీనంచేసుకు ని, అతన్ని అరెస్ట్ చేసి జ్యూడిషియల్ రి మాండ్ కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ షా కీర్ అహ్మద్ తెలిపారుఈకార్యక్రమంలో డి టిఎఫ్ సీఐ సుందల్ సింగ్,ఎల్లారెడ్డిఎక్సైజ్ ఎస్ఐ జలీలోద్దిన్,సిబ్బంది పాల్గొన్నారు.



## మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ జనవరి 31 అక్షరంన్యూస్/**
మండలంలోని బుధరావుపేట గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న అనాధ పిల్లల కోసం ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ లిరక్త దానం చేయడం మరొకరికి ప్రాణదానంలి చేయడం లాంటిదేనని అదేవిధంగా తలాసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులకు రక్త దాతలను అభినంది%శీ%చ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్రావు,మండల గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు

## నిధుల మంజూరు కై మంత్రికి వినతి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 31 అక్షరం న్యూస్:**
గ్రామాభివృద్ధి కొరకై నిధులు మంజూరు చేయాలని ముత్యాల సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు రాష్ట్ర మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కు వినతి పత్రం అందజేశారు. హైదరాబాదులోని సచివాలయంలో బుధవారం మంత్రి శ్రీధర్ బాబును కలిసిన సర్పంచ్ లావణ్య నాగరాజు గ్రామంలో నేలుకొని ఉన్న సమస్యల పరిష్కారనికై, నిరుద్యోగ యువతకు ఓసి-5 ఓబి కంపెనీలలో ఉపాధి అవకాశాల కొరకై చొరవ తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆమె తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.

## రౌడీషీటర్ అరెస్ట్.. రిమాండ్..



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 31 (అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో మంచాల సదానందం అనే రౌడీషీటర్ ను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిసిన వివరాల మేరకు పివి నగర్ కు చెందిన సదానందం అనే రౌడీషీటర్ గ్రామంలో మంగళవారం సాయంత్రం కూరగాయల సంతలో ఒక మహిళను విచక్షణ రహితంగా బూతులు తిట్టి, మీద చెయ్యి వేసి లాగాడు. బాధిత మహిళా ఫిర్యాదు మేరకు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. రౌడీషీటర్స్ ఎవరైనా పంచాయతీలు, సెటిల్మెంట్స్, బెదిరింపులకు పాల్పడ్డ, మహిళలపై దురుసుగా ప్రవర్తించిన సహించలేదని హెచ్చరించారు. నేరాలు ప్రవృత్తిగా మార్చుకుని సమాజానికి ఆటంకం కలిగిస్తే పిడి యాక్ట్ పెట్టి అరెస్ట్ చేస్తామన్నారు.

## అంబేద్కర్ బాబు,జగ్జీవన్ రావ్ విగ్రహాల ఆవిష్కరణ కు అడ్డుపడుతున్న ఆర్టీసీ ఎండి సజ్జనార్

**మహనీయుల విగ్రహాల ఆవిష్కరణను అడ్డుకునే వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 31/అక్షరం న్యూస్:**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్,జగజీవన్ రామ్ విగ్రహాల ముసుగులు తొలగించాలి అని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ మెంబెర్స్ ను ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు కోరారు.తిమ్మాపూర్ మండలంలో ఎల్ఎండి బస్టాండ్ వద్ద గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,మాజీ ప్రధాని బాబు జగజీవన్ రామ్ విగ్రహాలు ఏర్పాటు చేసారు.విగ్రహాలు ఆవిష్కరణ చేసే సమయంలో భూమి ఆర్టీసీ దంటూ ఆర్టీసీ ఎండి సజ్జనార్ అడ్డుపడుతున్నరని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ ఆరోపించారు.విగ్రహాలు పూర్తి అయ్యావరకు చూసి విగ్రహాలు నెలకొలిపిన తర్వాత ఆవిష్కరణ కాకుండా అడ్డుపడటం బాధాకరమైన విషయం.ప్రజల జీవితాలకు వెలుగు నిచ్చిన మహనీయుల విగ్రహాలు ముసుగు లేకుండ చూడాలి అని అడ్డుపడే వారి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తగిన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఇట్టి విషయం ను మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపెల్లి సత్యనారాయణ దృష్టి కీ కూడ తీసుకొని వెళ్ళామని, పెద్దపల్లి శాసనసభ్యులు విజయరామన రావు సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, కమిషన్ మెంబెర్స్ కొంకటి లక్ష్మినారాయణ, రేనుగుంట ప్రవీణ్ లకు ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపన్న,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ ద్వారా బుధవారం వినతి పత్రం అందించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గద్దర్ జయంతి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-31(అక్షరం న్యూస్)**
ఉద్యమకారుడిగా, మహా విప్లవ కవిగా తన జీవితాన్ని తాడిత పీడిత ప్రజల కోసం త్యాగం చేసిన ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యెల్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు ఈ సందర్భంగా జెడ్పిటిసి గుండం నరసయ్య మాట్లాడుతూ సమాజంలో ఉన్న అంతరాలు తొలగించాలని తన జీవితాంతం పరితపించి, తన గళంతో జనాలలో చైతన్య స్ఫూర్తిని రగిలించారని ఈ సందర్భంగా గద్దర్ సేవలను గుర్తు చేశారు.తెలంగాణ సాంస్కృతిక సమాజానికి ఆయన విశేషమైన సేవలందించారు. సాహిత్యం, సామాజిక న్యాయం. అణగారిన వర్గాల కోసం కొట్లాడారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యెల్ల బాల్ రెడ్డి అన్నారు ఉద్యమకారుడిగా, మహా విప్లవ కవిగా తన జీవితాన్ని బడుగు బలహీనవర్గాల కోసం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి గద్దర్. తుది శ్వాశ వరకు అణగారిన వర్గాల కోసమే పాటుపడి, తన పాట తో జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు,ఎంపీటీసీ శ్రీనివాస్,ప్యాక్స్ ముస్తాబాద్ చేర్మెన్ అన్నం రాజేందర్ రెడ్డి,కలకొండ కిషన్ రావు మాజీ జడ్పీటీసీ మెరుగు యాదగిరి గౌడ్,అంజన్ రావుబుర్ర రాములు గౌడ్,కుర్ర సావిత్రి, దీటి నర్సింలు కొప్పు రమేష్ కరెడ్ల కొండల్ రెడ్డి.కొండం రాజీ రెడ్డిఅగుళ్ల రాజేశం,ఉచిడి బాల్ - రెడ్డినవీన్. మధు,నరేష్,శ్రీనివాస్ రెడ్డి,విజయ్, సత్యం తదితరులు పాల్గొన్నారు

## విద్య బుద్ధులకై నిత్యం సరస్వతిని పూజించండి

### -సర్పంచ్ కొండవేనా ఓదెలు





**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 31 అక్షరం న్యూస్:**
విద్య బుద్ధులకై నిత్యం సరస్వతిని పూజించండి అని సర్పంచ్ కొండవేనా ఓదెలు యాదవ్ అన్నారు.. రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన జ్ఞాన సర్వస్వతీ విగ్రహాన్ని ఆచార్యులు సముద్రాల శ్రీనివాసచార్యులు వేదమంత్రాలతో చదువుల తల్లి జ్ఞాన సరస్వతి విగ్రహా ప్రతిష్టాపన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రమేష్ ,ఎంపీ ఓ భాస్కర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్,గ్రామ ఉప సర్పంచ్ చిట్టంపల్లి అనిల్ కుమార్, వార్డు సభ్యులు , ఆలయ కమిటీ చైర్మన్ వేగోళపు శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి గొర్రె సంతోష్ ,వెంకటేష్ ,శ్యామ్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, అంగన్వాడి టీచర్స్ మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు( ఓదెలు) గ్రామ నాయకులు ముప్పిడి శంకరయ్య మాచిడి లచ్చన్న పొన్నం కొమురయ్య పొన్నం బాలకృష్ణ మార్చిడి వెంకన్న మరియు గ్రామంలోని యువకులు కొండవేన ప్రభాకర్ యాదవ్ కొండవేన సుధాకర్ యాదవ్ నాడెం శ్రీనివాస్ వేగోళపు సంతోష్ మట్ట ప్రశాంత్ వేగోళపు సందీప్ ,నాడెం రాజేష్ ,బండి రాకేష్ ,కొండవేన అశోక్ , దొమ్మటి కిరణ్ ,వేగోళపు అశోక్ ,పోలు రమేష్ ,వేగోళపు రంజిత్ ,వేగోళపు అనిల్ చాటపూరి రాజ్ కుమార్ ,పల్లెర్ల శ్రావణ్, వేగోల కాంతు ,పిట్టల అనిల్, ఎరుకల కిరణ్ ,గుర్రాల దిలీప్ ,ఎరుకల ప్రదీప్ ,నేరెళ్ల ప్రదీప్ ,జాగిరి రమేష్ సాయిరాం తీగల అజయ్ నరేష్ మరియు పంచాయతీ సిబ్బంది ,గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## పంచాయతీ కార్యవర్గ సభ్యులను సన్మానించిన గ్రామ నాయకులు

**కరీంనగర్ తిమ్మాపూర్ జనవరి 31 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఐదు సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా బుధవారం గ్రామ సర్పంచ్ మామిడి సతీష్, ఉపసర్పంచ్ బుడిగే పర్శరాములు గౌడ్, వార్డు సభ్యులను గ్రామస్తులు, పలువురు నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాల్లో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన సర్పంచ్ సతీష్, ఉప సర్పంచ్ పర్శరాములు తో పాటు వార్డు సభ్యులను అభినందించారు.మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని వారిని ఆకాంక్షించారు.



## దివ్యాంగులనుఅన్నివిధాలుగాఆదుకుంటాం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 31/అక్ష రంన్యూస్:**
దివ్యాంగులను రాష్ట్రప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఎంఎల్ ఎ మదన్ మోహన్ రావ్ అన్నారు బుధవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో వికలాంగులైన 6గురికి మోటార్ వాహనాల తో పాటు సబ్సిడీ చెక్ లనుఅందచేశారుఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూవికలాం గులకు ఇలాంటి పథకాలు అందించడంచా లా సంతోషంగా ఉందని ఇలాంటి కార్యక్ర మాలు నిరంతరాయంగా కొనసాగుతాయ నిఅన్నారు నియోజకవర్గానికి చెందిన ప్రతి ఒక్క వికలాంగునికి ప్రభుత్వం తరఫున త నవంతు సహాయ సహకారాలను అందిస్తా నని తెలిపారుఈ కార్యక్రమంలో డిడబ్లూఓ బావయ్య, ఆర్డిఓ ప్రభాకర్ మైనారిటీనాయ కుడు మాజీ జెడ్టీసీ షేఖ్ గయాజ్ఉద్దీన్ తదితరులు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కా ర్యర్తలు పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### - ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్...



**మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 31/అక్షరం న్యూస్:-**
గ్రామాలను అభివృద్ధి చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.బుధవారం నాడు కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో నిర్మించిన స్మశాన వాటిక,అంగన్వాడి కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ గంట సంజీవరెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు.గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.ఎన్నికలలో ఇచ్చిన ఆరు హామీలను తూచా తప్పకుండా అమలు చేసి తీరుతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అశోక్ రెడ్డి,డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,టిపిసిసి సభ్యులు దస్రు నాయక్, ఎంపీడీవో రవీందర్రావు,పిఆర్ఏఈ మానస,కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## గ్రామపంచాయతీ ప్రగతి నివేదన

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వల్లే కొడకండ్ల అభివృద్ధి**
**సర్పంచ్ పసునూరి మధుసూదన్**



కొడకండ్ల,జనవరి31(అక్షరం న్యూస్):కొడకండ్ల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ప్రగతి నివేదన సమావేశం బుధవారం రోజున నిర్వహించారు.అనంతరం సర్పంచ్ పసునూరి మధుసూదన్ మాట్లాడుతూ 45 ఏండ్లలో అభివృద్ధి కానీ కొడకండ్ల మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీస్సులతో అభివృద్ధి చెందిందని, మంత్రి పదవి రావడంతో అన్ని మండలాలతో పోలిస్తే కొడకండ్లకు ప్రత్యేకమైనటువంటి పల్లెప్రకృతి వనం,రైతువేదిక,స్మశాన వాటిక, వాడ వాడల సిసి రోడ్లు,డ్రైనేజీలు, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ లు అప్పటికప్పుడే మంజూరు అయ్యేవని,అదేవిధంగా దయాకర్ రావు కొడకండ్లకు కొన్ని కోట్లు ఖర్చు చేసి ప్రత్యేకమైన శ్రద్ధ వహించిన ప్పటికి ఓడిపోవడం బాధాకరమని అన్నారు.రాజకీయంలో గెలుపోట ములు సహజమని,కొడకండ్ల ఇంత మంచి అభివృద్ధి జరగడానికి నాకు సర్పంచ్ అయ్యే అవకాశం కల్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని,అదేవిధంగా నాకు సహకరించిన ప్రజాప్రతి నిధులకు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పేరం రాముకు,ఎంపీటీసీ1 కుందూరు విజయలక్ష్మి-అమరేందర్ రెడ్డికి,ఎంపీటీసీ2 అందె యాకయ్యకు,ఉపసర్పంచ్ బోయిని రమేష్ కు,కార్యదర్శి శ్రీనివాస్ కు, వార్డు సభ్యులకు,గ్రామ పంచాయతీ సిబ్బందికి,గ్రామస్థులకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిందె రామోజీ, మసురం వెంకట నారాయణ, జక్కుల విజయమ్మ,కోటగిరి కుమార్,రాజిరెడ్డి,దూలం సతీష్, నర్మెట రాము,మల్లేష్,ఆశాకార్య కర్తలు,ఏఎన్ఎమ్ లు,విఓఏలు తదితరులు పాల్గొన్నారు.11

## అనుపురం గ్రామ ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశం...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 31 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అనుపురం జిల్లా పరిషత్ హై స్కూల్ లో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు దశరథం మరియు పదోన్నతి పై వెళుతున్న సునీత రాణి లను పాఠశాల విద్యార్థులు,పూర్వ విద్యార్థులు గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాలలో తమకు విద్యాబుద్ధులు నేర్పి తమ ఎదుగుదలకు పునాదులు వేసిన ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడం బాధగా ఉందని అన్నారు విద్యార్థులపై ప్రేమతో మెలుగుతూ నవ సమాజ నిర్మాణానికి తోడ్పడుతున్న ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు అనంతరం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ అనుపురం పాఠశాల తో తమకు ఉన్న అనుబంధాలను గుర్తు చేసుకున్నారు పాఠశాల విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు ఈ ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## వేములవాడ పట్టణ మహిళా ఉపాధ్యక్షురాలు గా పిట్టల అంజలి నియామకం...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 31 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన పిట్టల అంజలిని వేములవాడ పట్టణ మహిళ ఉపాధ్యక్షురాలుగా నియామకం చేయడం జరిగింది. నియామక పత్రాన్ని పట్టణ మహిళా అధ్యక్షురాలు తోట లహరి అందజేశారు. ఈ సందర్భంగా అంజలి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సహాయ శక్తుల కృషి చేస్తానని ఆమె అన్నారు. రానున్న పార్లమెంటు స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడతాననిఆమె అన్నారు. రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆమె అన్నారు. నా నియామకానికి సహకరించిన రవాణా శాఖ మంత్రి పొన్న%శీ% ప్రభాకర్ కి, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పాత సత్యలక్ష్మి కి, పట్టణ మహిళా అధ్యక్షురాలు తోటలహరి కి, పట్టణ, బ్లాక్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, చిలుక రమేష్, సంఘ స్వామి యాదవ్, కూరగాయల కొమరయ్య, కనికరపు రాకేష్, తుమ్ మధు, నాగుల రాము గౌడ్ వార్లకు ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేశారు.

## భావోద్వేగాల మధ్య సర్పంచులకు ఆత్మీయ వీడ్కోలు

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 31 (అక్షరం న్యూస్):**
గ్రామ సర్పంచుల పదవీకాలం బుధవారం నాటితో ముగియడంతో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం బుధవారం నిర్వహించారు. ఎంపీపీ జక్కుల అనిత అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డా. మారపల్లి సుధీర్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ మండల అభివృద్ధిలో సర్పంచులు పాత్ర రానున్న రోజుల్లో నిలిచిపోతుందని అన్నారు. రాజకీయాల్లో మరిన్ని అవకాశాలు అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్ల నిర్ణయం కంటే పర్సన్ ఇంచార్జి సర్పంచులను నియమిస్తే బాగుండేదని అభిప్రాయ పడ్డారు. గ్రామ అవసరాలు ప్రత్యేక అధికారులకంటే సర్పంచులకే పట్టు ఉంటుందని అన్నారు. ఆయా గ్రామాల్లో సర్పంచులకు రావలసిన బిల్లులు కోసం నా వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో నీటి కొరత లేకుండా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజమల్లారెడ్డి ప్రత్యేక శ్రద్ధతో చర్యలు చేపట్టారని కొనియాడారు. పాలనలో చివరి రోజు కావడంతో సర్పంచులు, ఎంపీడీఓ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు.సర్పంచులు ఐదేళ్ల కాలంలో ప్రజలకు కోసం చేసిన పనులకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకారం సమావేశంలో పంచుకున్నారు. అనంతరం సర్పంచులను శాలువాతో సన్మానించి, మెమొంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో భాస్కర్, ఏపీఓ కుమారస్వామి, ఎంపీఓ నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ రాజ మల్లారెడ్డి,




పంచాయతీరాజ్ ఏఈ సంతోష్ కుమార్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు గూడెల్లి రాజిరెడ్డి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మండల సురేందర్, వైస్ ఎంపీపీ మాడుగుల ఎర్రా, 22 గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో సర్పంచులకు ఘన సన్మానం...



ఖమ్మం/ తల్లాడ జనవరి 31 (అక్షరంన్యూస్)

బుధవారం పదవీ విరమణ చేయుచున్న కామేపల్లి మండలంలో పదవీ విరమణ చేయుచున్న గ్రామపంచాయతీ సర్పంచులకు డిసిసిబి డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా శాలువాలు తో సత్కరించి బొకేలతో కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని, సర్పంచుల పదవీకాలం లో బాధ్యతలు, కష్టనష్టాల గురించి బాధాతప్త హృదయంతో చర్చించుకున్నారు. సర్పంచులు పదవి లేకున్నా, ప్రజలలో నిత్యం ఉండి మా సేవల్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ గ్రామాలకు సర్పంచ్ పదవి అత్యున్నతమే అయినప్పటికీ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వారికి మళ్లీ అవకాశం రావచ్చని లేదా ఉన్నత పదవులు అలంకరించే అవకాశం ఉందని తెలిపారు, మీరంతా బాధ్యతల్ని సేవలను సక్రమంగా నిర్వర్తించారని మీరు చేసిన సేవల్ని ప్రజలు గుర్తుంచుకుంటారని , ప్రశంసించారు. ప్రజలతోనే కాకుండా వ్యక్తిగతంగా తనతో ఉన్న అనుబంధాన్ని మల్లిబాబు యాదవ్ గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫక్ ఫతే మహ్మద్, ఏపూరి మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, భానోత్ నర్సింహ నాయక్, రామకృష్ణ, లక్ష్మయ్య, అజ్మీర హరి, గ్రామ పంచాయతీల సర్పంచులు కోడెం సులోచన, అజ్మీర అర్జున్, భానోత్ రవి, మూడు దుర్గా జ్యోతి, లకావత్ బీమా జరుపల రామారావు, అనంత రాములు, గుగులోతు దేవి, సునీత కిన్నెర నాగయ్య, విజయ, బొడ్డు కాంతయ్య,జాటో తు లూసి, ఎన్. కళ్యాణి,ఎంపీటీసీ లు గుగులోత్ గబ్రు నాయక్, నల్లమోతు లక్ష్మయ్య, లకావత్ సునీత, ఇట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జేసి కళాశాలలో సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు...




ఖమ్మం/ తల్లాడ జనవరి 31 (అక్షరంన్యూస్)

ఖమ్మం ఆర్జేసి డిగ్రీ కళాశాల లో బుదవారం సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైబర్ క్రైమ్ ఎస్ఐ రంజిత్ కుమార్ హాజరై మాట్లాడారు. యువత సైబర్ నేరాల పైఅవగాన కలిగి ఉండాలన్నారు.ఖమ్మం లో ఇప్పటివరకు మూడు వేల ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు. ఇందులో 95 శాతం సరైన అవగాహన లేక 5 శాతం టెక్నికల్ గా చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ముఖ్యం గా సోషల్ మీడియా, సోషల్ నెట్వర్కింగ్ తదితర సామాజిక మాధ్యమాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. వ్యక్తిగత వివరాలను షేర్ చేయ వద్దని తెలిపారు. అదేవిదంగా వాట్సప్ వంటి సోషల్ నెట్వర్క్ వేదికల్లో ఎప్పటికప్పుడు నూతన వర్షన్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. అనంతరం కళాశాల అద్యాపకులు ఎస్ ఐ నీ ఘనం గా సన్మానించారు.సైబర్ మోసాలకు గురైతే 1930 నంబర్ కు సమాచారం అందించాలని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ.లింగయ్య, ఇంచార్జీ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## ఫిబ్రవరి 1న మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన...



ఖమ్మం/ తల్లాడ జనవరి 31 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఫిబ్రవరి 1వ తేదీన గురువారం మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా మధ్యాహ్నం రెండు గంటలకు మహబూబాద్ లోని బాలాజీ ఫంక్షన్ హాల్లో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలపై ఎమ్మెల్యే, నియోజకవర్గ ముఖ్యనాయకులతో, సాయంత్రం నాలుగు గంటలకు డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ బంగ్లాలోని వంటి కొమ్ము లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్లో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలపై ఎమ్మెల్యే, నియోజకవర్గ ముఖ్యనాయకులతో సమావేశం అవుతారని తెలిపారు. కావున ఆయా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో ఆ సమావేశానికి హాజరు కావాలని దయాకర్ రెడ్డి కోరారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కడియం పరామర్శ



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) జనవరి 31: మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి బు ధవారం పరామర్శించారు. ఖిలాషాపూర్ మాజీ సర్పంచ్ అల్లిబిల్లి నర్సయ్య తండ్రి ఇటీవల మృతి చెందగా, మృతుని చి త్రపటానికి కడియం శ్రీహరి పూలమాల వేసి నివాళులర్పించడంతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్మణికంఠ, మారజోడు రాంబాబు, మల్కపురం లక్ష్మయ్య, జిట్టే వీరస్వామి, బాల్నే రాజయ్య, కావటి యాదగిరి, చెంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలన పరుగు పెట్టాలి..

- అధికారులు మొద్దు నిద్రను వీడాలి...
- ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందేలా దృష్టి సారించాలి..
- లబ్ధి చేకూరలేదని ఫిర్యాదు అందితే అధికారుల్నే బాధ్యులను చేస్తాం..
- రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- 59, 60,1వ డివిజన్లలో ఆకస్మిక పర్యటన
- బైక్ పై కలియతిరుగుతూ సమస్యల పరిశీలన...



ఖమ్మం/తల్లాడ జనవరి 31 (అక్షరంన్యూస్)

ఖమ్మం : పాలన పరుగులు పెట్టాలనే లక్ష్యంతో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అడుగులు ముందుకు వేస్తున్నారు. ప్రధానంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలో తరచూ ఆకస్మిక పర్యటనలు చేస్తూ ప్రభుత్వ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా 59వ డివిజన్ దానవాయిగూడెం, 60వ డివిజన్ రామన్నపేట, ఒకటవ డివిజన్ కైకొండాయిగూడెంలో బుధవారం ఉదయం 06.45 నిమిషాల నుంచి అకస్మాత్తు పర్యటన చేశారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి ద్విచక్రవాహనంపై ఆ డివిజన్లన్నీ కలియతిరిగారు. ప్రధానంగా దానవాయిగూడెం, రామన్నపేట డివిజన్లలోని డంపింగ్ యార్డు, ఇళ్లు, రోడ్ల సమస్యలను పరిశీలించారు. కైకొండాయిగూడెంలో శ్మశాన వాటిక, సెంట్రల్ లైటింగ్,డ్రెయినేజీ సమస్యలు ఉన్నాయని గుర్తించారు. వీటితో పాటు మరికొన్ని సమస్యలను స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. వీటన్నింటినీ వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో ఏ ఒక్కరూ ఇబ్బందులు పడకుండా చూడటమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

### మంత్రి రాకతో ఉరుకులు.. పరుగులు పెట్టిన అధికారులు

ఉదయాన్నే పై డివిజన్లలో మంత్రి పొంగులేటి పర్యటన ఉందని ఆకస్మిక సమాచారం అందడంతో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో పాటు ఆయా శాఖల అధికారులు ఉరుకులు పరుగులు పెట్టారు. ద్విచక్ర వాహనంపై కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి డివిజన్లలో కలియ తిరుగుతూ స్థానిక ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి చొరవ చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు మొద్దు నిద్ర వీడి ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందేలా దృష్టిసారించాలని సూచించారు. ఏ ఒక్క అర్హుడూ తనకు ప్రభుత్వ ఫలం అందలేదని ఫిర్యాదు చేసినా దానికి అధికారుల్నే బాధ్యులను చేస్తామని హెచ్చరించారు. మంత్రి పర్యటనతో తమ డివిజన్లలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి..

- అనంతరం బాధితుల నుంచి వినతుల స్వీకరణ..
- వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశం..



ఖమ్మం/తల్లాడ జనవరి 31 (అక్షరంన్యూస్)

కూసుమంచి : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కూసుమంచి, నేలకొండపల్లి మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి పథక లబ్ధిదారులకు బుధవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కళ్యాణలక్ష్మి పథకం కింద 43 మంది లబ్ధిదారులకు రూ. 1,00,116ల చొప్పున చెక్కులను అందజేసినట్లు అన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ చేపట్టి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నేలకొండపల్లి మండలం చెరువుమాధారం గ్రామానికి చెందిన రైతులు 110 ఎకరాల్లో అంకుర్ వరి విత్తనాలు సాగుకు విత్తగా 60 రోజుల్లోనే ఈనిందని న్యాయం చేయాలని రైతులు మంత్రిని కోరగావ్యవసాయ శాఖ జెడి తో ఫోన్లో మాట్లాడారు. విచారణ చేసి కంపెనీపై చర్యలు తీసుకోవాలని రైతులకు నష్టపరిహారం అందించేలా చూడాలని, నకిలీ, నాసిరకం విత్తనాలు ఇస్తే పిడి యాక్ట్ పెట్టాలని ఆదేశించారు. సర్వే పరీక్ష ఉత్తీర్ణత పొందిన ప్రయివేటు సర్వేయర్లకు తగు పరీక్ష చేపట్టి, లైసెన్స్ ఇవ్వాలని జెడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ను మంత్రి ఆదేశించారు. సదరం సర్టిఫికెట్ కొరకు దరఖాస్తుదారులు రాగా సదరం క్యాంపు చేపట్టి వైకల్యం ఉన్న వారికి సర్టిఫికెట్ అందజేయాలని మంత్రి సూచించారు. నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామం చెరువు శిఖం, పట్టా భూముల సమస్యను సర్వే చేసి పరిష్కరించాలన్నారు. కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో ఖబరస్థాన్ కి ప్రహారి గోడ, 2 విద్యుత్ స్తంభాలు అవసరమున్నట్లు, వీటికై చర్యలు తీసుకోవాలన్నారు. 11కెవి, 22కెవిలకు షిఫ్టింగ్ నిమిత్తం విద్యుత్ శాఖ అధికారులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. తిరుమలాయపాలెం మండలం కేశవాపురం గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా కు సంబంధించి, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ, దేవాదాయ భూమి ఒక్క గజాన్ని వదిలే ప్రసక్తి లేదని, ఫెన్సింగ్, రక్షణ ఏర్పాట్లు చేసి, అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

అనంతరం తీర్థాల, కూసుమంచి శివాలయం జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. కనీస మౌలిక సదుపాయాల కల్పన చేయాలని, త్రాగునీటికీ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జాతరలకు వచ్చే రహదారుల ప్యాచ్ వర్క్ పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. గత జాతరల కంటే మంచిగా, ఎలాంటి లోతుపాట్లు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఆర్ అండ్ బి ఇఇ కె. శ్యామప్రసాద్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ సులోచన, ఎడి ఫిషరీస్ ఆంజనేయ స్వామి, మిషన్ భగీరథ ఈఈ వాణిశ్రీ, వ్యవసాయ, విద్యుత్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నార్తులకు ఆసరాగా నిలిచిన లయన్స్ క్లబ్...

**మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వరరావు...**

మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 31/అక్షరం న్యూస్:-కేసముద్రం మండలంలో నెలరోజులపాటు అన్నార్థుల ఆకలిని లయన్స్ క్లబ్ తీర్చిందని కేసముద్రం మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి కోలా అమరలింగేశ్వరరావు అన్నారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి హంగర్ రిలీఫ్ ప్రోగ్రాం 31వ రోజు క్లబ్ పాస్ట్ సెక్రటరీ లక్కాకుల సత్యనారాయణ,వినోద దంపతుల సహకారంతో వ్యవసాయ మార్కెట్ మిర్చి యార్డులో సుమారు 500 మంది రైతులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమానికి మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వర రావు హాజరై మాట్లాడుతూ..కేసముద్రం లయన్స్ క్లబ్ వారు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలు నెల రోజులు చేయడం అనేది చాలా గొప్ప విషయమని క్లబ్ సభ్యులను అభినందించారు.అనంతరం క్లబ్ అధ్యక్షులు బెజ్జం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ..క్లబ్ ఆధ్వర్యంలో జనవరి నెల 31 రోజులు దాతల సహకారంతో సుమారు రూ.1,20,000 ఖర్చుతో ఆరువేల మందికి పైగా అన్నదానం చేశామని తెలిపారు.ఈ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిజేశారు.నెల మొత్తం కార్యక్రమాలకు సహకరించిన లయన్ మిత్రులందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు తెలిపారు.అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ..క్లబ్ ఏర్పడి 19 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని అందులో భాగంగా బుధవారం నాడు రైతుల మధ్యన ఈ అన్నదాన కార్యక్రమాలు చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని వారు అన్నారు.అలాగే మంగళవారం వెంకటగిరిలో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు సహకారంతో అన్నదానం నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బెజ్జం ప్రేమ్ కుమార్ తో పాటు మార్కెట్ కార్యదర్శి అమరలింగేశ్వర రావు,క్లబ్ కోశాధికారి శామకూరి నర్సయ్య,వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్,ఫాస్ట్ జెడ్ సి యర్నం శ్రీరాములు,ఫాస్ట్ ప్రెసిడెంట్ నాగేశ్వరాచారి,ఫాస్ట్ సెక్రటరీ మారం సమ్మిరెడ్డి,పాస్ట్ ట్రెజరర్ చింతా కరుణాకర్,గార్లపాటి ప్రమోద్ కుమార్,కట్కూరి శ్రీనివాస్,కొడకండ్ల ప్రభాకర్,మడిపెద్ది వెంకటేష్,సట్ల గోపి తదితరులు పాల్గొన్నారు...



### సహకరించిన వారికి ధన్యవాదాలు...బెజ్జం ప్రేమ్ కుమార్ కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు..

నెలరోజులపాటు కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమానికి సహకరించిన దాతలకు,సభ్యులకు ధన్యవాదాలు.క్లబ్ చరిత్రలోనే నెలరోజుల పాటు కార్యక్రమంలో నిర్వహించడం ఇదే ప్రథమం.అందరి సహకారం ఇలాగే కొనసాగాలని ఆశిస్తున్నా...

## రామగుండం సమస్యలు పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ ని కలిసిన టిడిపి నాయకులు



గోదావరిఖని ప్రతినిధి /పెద్దపల్లి/ జనవరి 31/అక్షరం న్యూస్:

రామగుండం ఎమ్మార్వో ఆఫీస్ లో బుధవారం పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ అధ్యక్షతన జరిగిన లోకల్ బాడీ మీటింగ్లో తెలుగుదేశం పార్టీ పక్షాన పాల్గొనడం జరిగింది. ఈ మీటింగ్ లో పొలిటికల్ సమస్యలపైమాట్లాడుతూ,ప్రతి బూతు కి బి ఎల్ ఓలు ను నియమించడం జరిగింది. వారు ప్రతి బూతులో ఇటింటికి తిరిగి 18 సం"లు నిండిన వారిని ఓటు నమోదు చేయాలని సూచించారు. అలాగేగోదావరిఖని బ్రిడ్జి పై నుండి గత మూడు నాలుగు సంవత్సరాల నుండి కూడా అనేకమంది బ్రిడ్జి పై నుండి దూకి చనిపోవడం జరిగిందని బ్రిడ్జిపై ఫినిషింగ్ వేయాలని కోరామని తెలిపారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ ప్రభుత్వానికి సమస్యను వివరిస్తామన్నారు. నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని రామగుండం తెలుగుదేశం పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. కే నిమ్మకాయలు ఏడుకొండలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్,కంది చంద్రయ్య టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ముదిగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టియుసి అధ్యక్షుడు, పెగడపల్లి రాజనర్సు సింగరేణి కాల రిస్ లేబర్ యూనియన్ అండ్ టిఎన్టియుసి కోశాధికారి అండ్ ఆఫీస్ ఇన్చార్జి, కంది చందు పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ సల్ల రవీందర్ టిఎన్టియుసి నాయకులు, చిటికెల రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శం కమాన్పూర్ గ్రామస్తులు



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 31/అక్షరం న్యూస్:

పెద్దపల్లి జిల్లా,మండల కమాన్ పూర్ గ్రామ నివాసి కోటగిరి రాజయ్య((59) బుధవారం ఉదయం పరమపదించగా,కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ కమాన్పూర్ మండల అధ్యక్షులు నరసింహ చారి లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్ నేత్రదానం గురించి అవగాహన కల్పించడం జరిగింది. అందుకు కుటుంబ సభ్యులు అంగీకరించగా ఎల్విపి టెక్నీషియన్ నరేందర్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఎల్.వి.ప్రసాద్ ఐ బ్యాంక్ పంపించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య భారతి, కుమారులు ప్రసాద్ లావణ్య లక్ష్మణ చారి సాయి ప్రియ కూతుర్లు రమా భాస్కర్ స్వాతి రవి కుమార్ మనుమరాండ్లు,మనుమలకు,సదాశయఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సిహెచ్ లింగమూర్తి కమాన్పూర్ సదాశయ మండల అధ్యక్షులు నరసింహ చారి సభ్యులు రఘుపతి లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి ఎల్వి ప్రసాద్ టెక్నీషియన్ నరేందర్ ఎల్విపి వారి అభినందన పత్రాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. సమాజహితాన్ని కోరి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు శ్రవణ్ కుమార్,గౌరవ సలహాదారులు నూకా రమేష్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎస్ఎంఎస్ ప్లాంట్, జిల్లా అధ్యక్షులు రాజమౌళి,వాసు,,మల్లయ్య అభినందన లు అందజేయడం జరిగింది.

## ముగిసిన జిల్లా స్థాయి జీవశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం



జ్యోతి నగర్ జనవరి 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి జీవశాస్త్ర ఉపాధ్యాయుల ప్రయోగాల నిర్వహణ ...ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. ముగింపు సందర్భంగా పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారులు డీఈఓ డి మాధవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, ఏ ఎం ఓ పి ఎం షేక్ . పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాజు , తెలంగాణ సైన్స్ అకాడమీ అధికారులు డాక్టర్ ఎస్ రేవతి, అమీర్ అలీ జీవశాస్త్ర ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలను అందించారు. జీవశాస్త్ర ప్రయోగాలలో తర్ఫీదు పొంది పాఠశాలలో పాఠశాలలోని విద్యార్థులకు సైన్స్ పట్ల అభివృద్ధి కలిగిస్తూ, పర్యావరణాన్ని కాపాడుటలో విద్యార్థులు అనేక ప్రయోగాల ద్వారా నూతన విధానాలతో ప్రకృతిని పరిసరాలకు నష్టం వాటిల్లకుండా అభివృద్ధి చెందుతున్న మన దేశానికి రక్షణ కవచాలుగా మారాలని తెలియజేశారు. పెద్ద పెల్లి జిల్లా స్థాయి జీవశాస్త్ర ఉపాధ్యాయుల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమము పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ మరియు తెలంగాణ జీవశాస్త్ర ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుళ్ళ అంజని కుమార్ నరేష్ తెలంగాణ సైన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం చాలా సంతోషదాయకము. ఉపాధ్యాయులు ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఎన్నో విషయాలను తెలుసుకొని సైన్స్ అకాడమీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. 42 మంది జీవశాస్త్ర ఉపాధ్యాయులకు సైన్స్ అకాడమీ తరుపున ప్రయోగ దీపికలను మరియు సర్టిఫికెట్లను అందజేశారు.

### విద్యుత్ రంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చింది

# బీఆర్ఎస్ ప్రభుత్వమే





- కాంట్రాక్టు వ్యవస్థను రూపుమాపి 23,000 మందిని ఆర్టిజన్స్ గా గుర్తించి వారి కుటుంబాలకు భరోసా కల్పించాం.....
- టిఆర్.వీకే.ఎస్ సంఘం తోనే విద్యుత్ కార్మికుల అపరిష్కృత సమస్యలకు పరిష్కారం.....
- తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్.58 డైరీని ఆవిష్కరించిన మాజీ విద్యుత్ శాఖ మంత్రి : జగదీష్ రెడ్డి

భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ జనవరి.31/ అక్షరం న్యూస్బీ రాష్ట్ర చరిత్రలోనే విద్యుత్ రంగంలో ఎన్నో మార్పులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని మాజీ విద్యుత్ శాఖ మంత్రి ,సూర్యపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేవీ. జాన్సన్ అధ్యక్షతన హైదరాబాద్ తెలంగాణ భవన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘ డైరీ, టేబుల్ క్యాలెండర్ మరియు వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ విద్యుత్ శాఖ మాత్యులు, సూర్యపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి పాల్గొని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘ డైరీ, టేబుల్ క్యాలెండర్ మరియు వాల్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర చరిత్రలో విద్యుత్ రంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చామని, విద్యుత్ ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ అమలు చేశామని, కాంట్రాక్టు వ్యవస్థను రూపుమాపి 23,000 మందిని ఆర్టిజన్స్ గా గుర్తించి, ఆ కుటుంబాలకు భరోసా కల్పించామని ,ఓ అండ్ ఎం కార్మికులు గత 30 సంవత్సరాల గా ఎదురుచూస్తున్న సింగిల్ మస్టర్ స్కేల్ ని తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం వినతి మేరకు 2022 పీఆర్సీ నుంచి సింగల్ మస్టర్ స్కేల్ అమలు చేశామని పేర్కొన్నారు. అదే విధంగా విద్యుత్ ఉద్యోగులు ,సంఘ సభ్యులు సంస్థ మనుగడ కోసం పనిచేయాలని, టిఆర్.వికె.ఎస్ సంఘ సభ్యులకు ఏమైనా ఆపద ఉంటే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ,పార్టీ నాయకులు పూర్తి అండదండలు అందిస్తామని తెలిపినారు. అనంతరం తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘ పక్షాన విద్యుత్ కార్మికుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కొరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున తగు ప్రయత్నాలు చేయాలని కార్మిక సంఘం నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, జేఏసీ నేత దేవి ప్రసాద్, ఆర్.జె.సి కృష్ణ మరియు తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాష్ ,రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంపెనీల కార్యవర్గ సభ్యులు, రీజినల్ కార్యవర్గ సభ్యులు, డివిజన్ కార్యవర్గ సభ్యులు, ఆర్టిజన్ నాయకులు, మహిళా ఉద్యోగులు మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు వెంటనే రైతుల ఎకౌంటుకు జమ చేయాలి ..

- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన
- తహసీల్దార్ కు వినతి ...



ఖమ్మం/ వైరా జనవరి 31 (అక్షరంన్యూస్)

వైరా:-వానాకాలం సీజన్లో రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసి 50 రోజులు దాటిన నేటికీ రైతుల ఎకౌంటుకు డబ్బులు జమ చేయలేదని వెంటనే ధాన్యం డబ్బులు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గండగలపాడు రైతులు వైరా తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వర్షాకాలం వ్యవసాయ సీజన్ లో రైతులు పండించిన దాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసి 50 రోజులైనా డబ్బులు చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కౌలు చెల్లించేందుకు వరి కోత యంత్రాలకు చెల్లించే డబ్బులు లేక మరోవైపు పెట్టుబడులకు తెచ్చిన అప్పులు, వడ్డీలు రైతులకు భారమై ఇబ్బందులకు గురవుతున్న ప్రభుత్వం డబ్బులు సకాలంలో చెల్లించటం లేదని అన్నారు, కొన్ని కుటుంబాలు నిత్యావసర సరుకులు, పిల్లలు స్కూల్ ఫీజు కూడా బాధ పడుతున్నారు అని వైరా మండలంలో సుమారు 18 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయి ఉందని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సకాలంలో స్పందించకపోతే మండలంలో రైతుల సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తహశీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా అధికారులు దృష్టి కి వెంటనే తీసుకువెళ్ళి ధాన్యం డబ్బులు రైతులు బ్యాంకు ఖాతాలకు జమ చేసే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, పైడిపల్లి సాంబశివరావు రైతులు కామినేని రవి చిత్తారు మురళి పల్లెబోయిన కృష్ణ, పుచ్చకాయల రామయ్య,పొన్నెకంటి కొండలరావు ,గోడ్ల లక్ష్మయ్య, బెజవాడ మల్లయ్య,అమరనేని వేణు, యనమద్ది రామకృష్ణ, ప్రేమ్, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి సీఐగా బాధ్యతలు చేపట్టిన రవీందర్ నాయక్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 31/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రవీందర్ నాయక్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన నిర్మల్ స్పెషల్ బ్రాంచ్ నుండి బదిలీపై ఇక్క డికి వచ్చారు. గతంలో ఇక్కడ సిఐగా పని చేసిన ఎన్ శ్రీనివాస్ బదిలీపై హైదరాబాద్ ఐజి కార్యాలయానికి వెళ్లారు. నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ నా యక్ మాట్లాడుతూ తన సర్కిల్ పరిధిలో ని మండలాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు అధికారు లు ప్రజాప్రతినిధులు శాంతిభద్రతల పరిర క్షణకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం సిఐని స్థానిక ఎస్సై బొజ్జ మహే ష్, ఏఎస్ఐలు, పోలీసు సిబ్బంది అభినంద నలు తెలిపారు.

## ప్రజలకు అవగాహన కల్పించాలి... పురపాలక సంఘం చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 31. నులి పురుగుల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి సూచించారు. జాతీయ నులి పురుగుల నివారణ అవగాహన పై బుధవారం పురపాలక సంఘం కార్యాలయ సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, కమిషనర్ కటకంగూరి ప్రసన్న రాణి లు మాట్లాడుతూ %ూచీవీ%, అంగన్వాడీ మరియు ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులి పురుగుల మందులు పంపిణీ చేయాలని అలాగే 19వ తేదీన మాప్-అప్-డే నిర్వహించి మందులను పొందని పిల్లలకు అవగాహన కల్పించి మందులు పంపిణీ చేయాలని సూచనలు చేశారు. సమావేశంలో వార్డు కౌన్సిలర్లు పోతురాజు రాజు, మార్నేని శ్రీదేవి , కో అప్షన్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ డా.విజయ్ కుమార్ , మెప్మా %ణవీజ% విజయ , సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి, %ూచీవీ%, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

- మండల నోడల్ అధికారి రఘునందన్ రెడ్డి



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 31:మానవ జీవనంలో ఉద్యోగికి పదవి విరమణ అనేది ఒక భాగమేనని రఘునాథ పల్లి మండల నోడల్ అధికారి రఘునందన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఖిలాషాపూర్ ఉన్నత పాఠశాలలో గత దశాబ్ద కాలంగా పైగా ఆఫీస్ సబార్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న బండ్ల జాన్ పదవి విరమణ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యా యుడు ఎ.శ్రీనివాసులు అధ్యక్షతన జరిగగా ముఖ్య అతిథిగా రఘునందన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో చేరే ముందు ఎంత ఆనందంగా ఉంటామో, విరమణ సమయంలో అంతకంటే ఎక్కువ బాధతప్త హృదయంతో ఎవరైనా ఇంటికి వెళ్లల్సిందే ఇది మన జీవితంలో ఒక భాగమే అన్నది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవా లన్నారు. అనంతరం పదవి విరమణ పొందిన బండ్ల జాన్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల పిఆర్టియు అధ్యక్షుడు పరిపూర్ణ చారి,మాజీ ప్రధానోపా ధ్యాయురాలు లక్ష్మి,శ్యామ్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు భగ వాన్ రెడ్డి, రమేష్, లింగమూర్తి, సుజాత, అలకనంద,ఫాతిమా, మాధవీలత, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా హద్దుమీరితే కఠినంగా వ్యవహరిస్తాం..

- రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరి కదలికలపై ప్రత్యేక నిఘా.. బృందాలు..
- మార్పు లేకుంటే ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) యాక్ట్ నమోదు..
- నేర ప్రవృత్తిని వీడితే రౌడీషీట్ తొలగిస్తాం...
- నేరప్రవృత్తిని మార్చుకోవడానికి కౌన్సిలింగ్ మంచి అవకాశం..
- ఏలాంటి నేరాలు నమోదు కాకుండా సత్ప్రవర్తనతో వున్న పాత నేరాస్థుల
- రౌడీషీట్ తొలగింపు.
- రౌడీషీటర్ల కౌన్సిలింగ్ లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్..



ఖమ్మం/తల్లాడ జనవరి 31 (అక్షరంన్యూస్)

శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా హద్దుమీరి ప్రవర్తిస్తే కఠినంగా వ్యవహరిస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు.ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లలో మార్పు కోసం ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో పోలీస్ కమిషనర్ కౌన్సిలింగ్ ఇచ్చి, ఒక్కొక్కరి నుంచి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. వారు ఎక్కడెక్కడ నివాసం ఉంటున్నారు.. ఏం పని చేసి జీవిస్తున్నారో ఆరా తీశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...

నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని పెర్కొన్నారు. గతంలో నేరాలకు పాల్పడిన పాత నేరస్తులు, రౌడీషీటర్లు, నేర స్వభావం గలవారు తమ నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, కాదని ఎవరైనా యధావిధిగా నేరాలకు పాల్పడుతున్నట్లు తేలితే ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూముల కబ్జాలకు పాల్పడే రౌడీషీటర్లు, రియల్టర్లపై పోలీసులు దృష్టి సారించినట్లు తెలిపారు. జిల్లాలో జరిగే నేరాల్లో ఎక్కువగా రౌడీ షీటర్లే నిందితులుగా ఉంటున్నారని, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుని దాడులకు దిగుతూ.. పోలీస్ రికార్డుల్లోకి ఎక్కుతున్న నేపథ్యంలో వారిపై ప్రత్యేక నిఘా పెట్టి కట్టడి చేయడంలో భాగంగా ముందుగా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు.

గత కొంత కాలంగా తమ వైఖరిని మార్చుకుని ఏలాంటి నేరాలు పాల్పడకుండా, పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు కాకుండా సత్ప్రవర్తనతో వున్న పాత నేరాస్థులను ఒక్కొక్కరి కేసు డైరీని పరిశీలించి వారిపై వున్న రౌడీషీట్ ను తొలగించారు. నేరాలు పునరావృతం పరిణామాలు ఉంటాయని, తిరిగి రౌడీ షీట్ తెరుస్తామన్నారు. జిల్లాలో ఎక్కడైనా రౌడీషీటర్లు, నేరస్తులు ఇబ్బంది పెడుతుంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా పబ్లిక్‌గా న్యూసెన్స్ చేసే అకతాయిల పట్ల కఠినంగా ఉండాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.




# సీనియర్లకు ముండి చెయ్యి...??

- కష్టపడి పని చేసే వారికి ప్రాధాన్యత కరువు
- మండిపడుతున్న సీనియర్ నాయకులు
- త్వరలో రాష్ట్ర మంత్రిని కలిసేందుకు సిద్ధం

రామగిరి (పెద్దపల్లి జిల్లా ) జనవరి 31 అక్షరం న్యూస్

గత 10 సంవత్సరాలుగా అధికారానికి దూరంగా ఉన్నా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడమే కాకుండా ఇటీవల జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఆర్.జి త్రీలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన ఐఎన్టియుసి ఘన విజయం సాధించింది.. కానీ అసలు కదా ఇక్కడే మొదలైంది.. ఐఎన్టీయూసీలో సీనియర్ నాయకులు కాదని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వేరే యూనియన్ నుండి ఐఎన్టియుసి చేరిన వ్యక్తులకు ఉన్నత స్థానం కల్పిస్తున్నారని ఆరోపణలు ఎదురవుతున్నాయి.. ఎప్పటినుండో ఐఎన్టీయూసీ జెండా మోస్తున్న సీనియర్ నాయకులను కాదని ఇటీవల వచ్చిన వలసదారులకు ఎక్కువ ప్రియారిటి ఇస్తున్నారని సీనియర్లు పలువురు బాహటంగానే మండిపడుతున్నారు. యూనియన్ కోసం కష్టపడి పనిచేసే నాయకులకే కమిటీలో ప్రాధాన్యత స్థానం కల్పించాలని లేనియెడల అవసరమైతే ఈ విషయంలో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని కలిసేందుకు ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు సిద్ధమైనట్టు వినికిడి.

# ప్రభుత్వ పాఠశాలకు లాప్టాప్, పుస్తకాల పంపిణీ



హనుమకొండ , పరకాల, జనవరి 31, అక్షరం న్యూస్.

డాక్టర్ దివాకర్ జంధ్యం యూఎస్ఏ మొన్న దామెర మండలం ల్యాదేళ్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు ఇచ్చిన మాట ప్రకారం జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలకు లైబ్రరీ పుస్తకాలను, లాప్టాప్ ను బుధవారం హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి ఆధ్వర్యంలో దివాకర్ కుటుంబ సభ్యుల (జంధ్యం దయాకర్) సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిట్టల రమేష్, మాందాటి శ్రీకాంత్, అన్నబోయిన రోహిత్, నన్నేబోయిన శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి నూతన ఎస్ఐ గా బొజ్జ మహేష్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ జనవరి 31/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి నూతన సబ్ ఇ న్స్పెక్టర్ గా బొజ్జ మహేష్ బుధవారం పద వి బాధ్యతలు స్వీకరించారు ఇప్పటివరకు ఎస్సైగా పనిచేసిన చిందం గణేష్ బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి బొజ్జ మహేష్ ఎల్లారెడ్డికి బది లీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఎల్లారెడ్డి మండలంలో శాంతి భ ద్రతల స్థాపనకు కృషి చేస్తానన్నారు. ఇందు కు ప్రజలు,అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. అనంత రం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిం చిన మహేష్ ను ఏఎస్ఐ లు, పోలీసు సి బ్బంది అభినందనలు తెలిపారు.



# ప్రతినిధులతో అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన సమావేశం....!

రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, జనవరి - 31 (అక్షరం న్యూస్):

రెవెన్యూ డివిజనల్ అధికారి, వేములవాడ మధుసూదన్.చే వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం కి సంబంధించిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమును నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్ ఎస్ ఆర్ -2024 లో బాగంగా 01.01.2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయించటం జరుగుతుందని తెలిపారు. ఎస్ ఎస్ ఆర్-2024 తుది ఓటరు జాబితా ఫిబ్రవరి 8 వ తేదీన ప్రకటించ బడుతుందని తెలిపారు. 2024- ఎన్నికల సందర్భంగా ఈవీఎం మరియు వి వి పి ఎ టి ఎస్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించటం కోసం ఆర్డీవో కార్యాలయంలో ఒక ఈవీఎం మరియు వి వి పి ఎ టి అవగాహన ప్రదర్శన కేంద్రం ను ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. ఇట్టి సమావేశమునకు రాజకీయ పార్టీల ప్రతినిధులు. పొలాస. నరేందర్ (బి ఆర్ ఎస్), వి. నిత్యానంద రావు (కాంగ్రెస్), ఎం. రాము (బి ఆర్ ఎస్), జింక ఎల్లయ్య (వైఎస్సార్సీపీ), డి ఏ ఓ సురేష్ మరియు ఎలక్షన్ నాయబ్ తహశీల్దార్ బి. శ్రవణ్ కుమార్ లు పాల్గొన్నారు

# గ్రామ ప్రజల సహకారమే నా విజయానికి కారణం..

- చల్లా ఆశీస్సులతోనే నా పాలన.
- ఊర రవీందర్ రావు..



హనుమకొండ , పరకాల, జనవరి 31, అక్షరం న్యూస్.

గ్రామ ప్రజల సహకారంతోనే నడికూడ గ్రామాన్ని అభివృద్ధి పరిచానని నడికూడ గ్రామ సర్పంచ్ ఊర రవీందర్ రావు అన్నారు. బుధవారం నడికూడ గ్రామపంచాయతీ ఆవరణలో ఐదు సంవత్సరాల పరిపాలన పూర్తయిన సందర్భంగా గ్రామ పాలకవర్గానికి వీడ్కోలు సమావేశాన్ని గ్రామస్తులు నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ రవీందర్రావు, ఉప సర్పంచ్ కిన్నర మణి వార్డు సభ్యులను గ్రామస్తులు శాలవలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రవీందర్రావు మాట్లాడుతూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతోనే సర్పంచిగా గెలుపొందానని ఆయన అండదండలతోనే గ్రామ అభివృద్ధికి కృషి చేశానని నడికూడ గ్రామ ప్రజల పూర్తి సహకారం తనకు ఉందని తన గ్రామస్తుల కృషితోనే ఈరోజు నడికూడ గ్రామాన్ని అన్ని రకాల అభివృద్ధి పరచానని అన్నారు. ఇలాంటి అవకాశం కల్పించిన పాలకవర్గానికి, గ్రామస్తులకు, మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు తనకు సహాయ సహకారాలు అందించారని పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడికుడ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు దూరిశెట్టి చంద్రమౌళి, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల లబ్ధిని సక్రమంగా గిరిజనులకు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి..

**జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్**



ఖమ్మం/ తల్లాడ జనవరి 31 (అక్షరంన్యూస్)

గిరిజనల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల లబ్ధిని సక్రమంగా గిరిజనులకు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, భద్రాచలం ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్‌తో కలిసి సిఎం గిరివికాసం, ప్రధానమంత్రి ఆది ఆవాస్ గ్రామయోజన, ట్రైకార్ పథకాలు, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ (డిఎల్‌సి) పరిధిలో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఎంఏఏజివై పథకంకు మొదటి దశ రూ.2 కోట్లతో మంజూరు చేసిన ఇంజనీరింగ్ మరమ్మత్తుల పనుల పురోగతిపై వివరాలను తెలుసుకొని మిగులు వేగవంతం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. , రెండవ దశకు సంబంధించి రూ.2 కోట్ల 40 లక్షలతో చేపట్టనున్న ప్రతిపాదిత పనుల నిమిత్తం ఆయా శాఖల వారీగా వివరాలను సమీక్షించారు. గిరిజనుల ఆర్థిక స్వావలంభన కొరకు ట్రైకార్ పథకం క్రింద 2020%--%21 ఆర్థిక సంవత్సరంనకు సంబంధించి యూనిట్ల స్థిరీకరణలో పెండిరగ్ యునిట్లపై ప్రత్యేక దృష్టిసారించి వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్‌కు సంబంధించి కొనిజర్ల, సింగరేణి, రఘునాథపాలెం మండలాలకు సంబంధించి పోడు పట్టాలు పొందిన గిరిజనులు సాగునీటికి బోర్‌వెల్స్ అనుమతించగలరని, మట్టి రోడ్లను నిర్మించవలసినదిగా సమర్పించిన దరఖాస్తులను కమిటీ పరిశీలనచేసి ఆమోదించడం జరిగింది. వన్యమృగాలను వేటాడటం నిషేదమని, చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా అటవిశాఖ అధికారి సిద్దార్ధ విక్రమ్‌సింగ్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏ.పి.ఓ డెవిడ్‌రాజ్, అటవి, నీటిపారుదల, విద్యుత్, వైద్య, వ్యవసాయ, పంచాయితీరాజ్, రహదారులు భవనాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లు నియమకం

మహబూబాబాద్ జిల్లా గంగారం జనవరి 31(అక్షరం న్యూస్)

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లో 12గ్రామపంచాయతీలలో సర్పంచుల పదవీకాలం నేటితో ముగియడంతో ప్రభుత్వం స్థానిక సంస్థలు ఎన్నికలు వచ్చేంతవరకు స్పెషల్ ఆఫీసర్లను నియమకం ఏర్పాటు చేశారు

1- బావూరుకొండ- బి లక్ష్మణ్ FSO,%2- చింతగూడెం డి సతీష్ రేంజ్ ఆఫీసర్,3- దుబ్బ గూడెం-%వీ% కిషోర్%ాజూ%4- గంగారం- %ా% సత్యనారాయణ - %వీూ%5- జంగాల పెల్లి - రామదాసు %ఖీూ

%6- కామారం-%జు%.రాము తహసిల్దార్7- కోడిశెలమిట్ట- ఎం. పద్మావతి %ఋ%8- కోమట్ల గూడెం-వి. అపర్ణ %వీూఋ%9- మడేగూడ-%వీ%. ముని ప్రసాద్ %ాజూ%10- మర్రిగూడెం-%ా%. రామలక్ష్మి ఐ సి డి ఎస్

11- పూనుగొండ్ల-%వీణ% అంకుసలి %ాజూ%12- తిరుమల గండి వి. విజయ %ాజు% నియమించారు.



# గ్రామ సర్పంచుల పదవీకాలం ముగింపు

సర్పం పల్లి గ్రామ సర్పంచి భర్త ఫకీర్ ఖాన్ ను సన్మానించిన గ్రామస్తులు యువకులు.

వికారాబాద్, జనవరి 31, అక్షరం న్యూస్ :

గ్రామ సర్పంచుల పదవీకాలం పూర్తవుతున్న సందర్భంగా వికారాబాద్ మండల పరిధిలోని సర్పం పల్లి గ్రామ సర్పంచ్ భర్త ఫకీర్ ఖాన్ ను గ్రామస్తులు, యువకులు శాలువాతో సన్మానించారు. బుధవారం గ్రామంలోని ఓ ఫామ్ హౌస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని ఐదు సంవత్సరాల పదవి కాలంలో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాడని. గ్రామంలోని ప్రతి ఒక్కరు ఇది కచ్చితంగా గుర్తుంచుకోవాలని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ భర్త ఫకీర్ ఖాన్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందించిన గ్రామ ప్రజలకు, వార్డు సభ్యులకు,కృతజ్ఞతలు తెలిపారు గ్రామస్తుల సహకారంతోనే ఐదు సంవత్సరాలుగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నామని అందరం కలిసికట్టుగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహమ్మద్ సాబెర్, ఇంతియాజ్,అజీమ్,రావుఫ్ ఖాన్,రఫీ, ఫిరోజ్ ఖాన్, జహీర్ సర్ఫరాజ్,ఆసిఫ్ ఖాన్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# మాదారం నూతన జీపీ భవనం ప్రారంభించిన సర్పంచ్ రామ్ రెడ్డి



గ్రామ అభివృద్ధి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జనవరి 31: మండలంలోని మాదారం గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయం భవనాన్నిసర్పంచ్ గుడి రాంరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు, గ్రామంలో జరిగిన అభివృద్ధికి ప్రజలు ఎంతగానో సహకరించారని అన్నారు, అనంతరంసర్పంచ్ దంపతులను గ్రామస్తులు, వార్డు సభ్యులు ఘనంగా సన్మానం చేశారు,ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి అనుముల నర్మద, ఉప సర్పంచ్ బూరుగు మణెమ్మ, మారబోయిన రాజయ్య, నీరజ, అరూరి నర్సయ్య, ఉమ్మగోని శ్రీహరి, కళ్లెపు దర్గాస్వామి, అస్లాం, బాలేనె రవి, అబ్దుల్ ఖాదర్, విజయ, మాజీ సర్పంచ్ అరూరి శ్రీనివాస్, ఉమ్మగోని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాలను అభినందించిన పాల్వంచ ప్రజాప్రతినిధులు

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /జనవరి.31/ అక్షరం న్యూస్‌బీ ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కేంద్ర మార్కెటింగ్ సహకార సొసైటీ డీసీఎంఎస్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన కొత్వాల శ్రీనివాసరావు ను పాల్వంచ మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించి అభినందించారు. బుధవారం పాత పాల్వంచలో కొత్వాల స్వగృహంలో పాల్వంచ జడ్పిటిసి సభ్యులు బరిపటి వాసుదేవరావు, ఎంపిపి మడివి సరస్వతి, పాల్వంచ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, పెద్దమ్మతల్లి దేవాలయం డైరెక్టర్ ఎస్వీఆర్కే ఆచార్యులు, లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ బి.విజయ్, పలువురు సర్పంచ్ లు, ఎంపిటిసి సభ్యులు కొత్వాలను కలిసి బొకే లు, శాలువాతో సత్కరించి అభినందించారు. రైతాంగానికి కొత్వాల చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, లక్ష్మీదేవిపల్లి ఉపసర్పంచ్ శేఖర్, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, మడివి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# పొక్సో ,గంజాయి కేసులలో పోలీసులు అరెస్టు వారంట్ లను అమలుపరచాలి

- సబ్ డివిజన్ల వారీగా పెండింగ్ కేసులపై పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం
- సమీక్షా సమావేశంలో పాల్గొన్న ప్రధాన న్యాయమూర్తి : పాటిల్ వసంత్



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జనవరి.31/ అక్షరం లీగల్: పొక్సో , గంజాయి కేసులలో పోలీసులు అరెస్టు వారంట్ లను అమలుపరచాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ పేర్కొన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ పోలీసు అధికారులతో సబ్ డివిజన్ల వారీగా పెండింగ్ కేసుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ భారత శిక్షాస్మృతి ప్రకారం పొక్సో , గంజాయి కేసులలో అరెస్టు వారంట్లు అమలుపరచాలని, అరెస్ట్ వారెంట్లు అమలు కాని కేసులలో వారి జమానతు దారులకు నోటీసు లివ్వాలని, అప్పటికి హాజరుకానిచో జామీనుదార్లను అరెస్ట్ చేయాలి ఆదేశించారు. అలాగే చెక్కు బౌన్స్ కేసులలో వారంటు అమలు పరచడం లేదని పోలీసులకు సంబంధం లేనప్పటికిని కోర్టులు ఇచ్చిన వారంటులను అమలుపరచాల్సిందిగా సూచించారు. సెషన్స్ కేసులలో షెడ్యూల్ ఇచ్చిన ప్రకారం సాక్షులను ప్రవేశపెట్టాలని కేసులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సబ్ డివిజన్ల వారీగా, పోలీస్ స్టేషన్ల వారీగా ప్రతి కేసు వాటి యొక్క వివరాలు తెలిపి , త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మణుగూరు కోర్టు అభివృద్ధి పనుల గురించి ఎస్టిమేషన్ త్వరితగతిన అందజేయాలని, జ్యునల్ కోర్టు అభివృద్ధికి ఇప్పటికే విడుదలైన 60 లక్షల ఎస్టిమేషన్ పంపాలని ఆర్అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి, ఎమ్.శ్యామ్ శ్రీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి. భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, మొదటి అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎ.సుచరిత, భద్రాచలం ఏ ఎస్పి పంకజ్ పరితోజ్, డిసిఆర్బి, డిఎస్పి మల్లయ్య స్వామి, కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్, ఇల్లందు డిఎస్పి రమణమూర్తి, మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు , ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.నాగేశ్వరరావు, అసిస్టెంట్ ఇంజనీర్ బి.సురేష్, జిల్లా కలెక్టర్ ఆఫీస్ నుండి లీగల్ సూపరింటెండెంట్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ పురుషోత్తం లు, పోలీస్ స్టేషన్ల వారిగా సర్కిల్ ఇన్స్పెక్టర్లు,సబ్ ఇన్స్పెక్టర్లు కోర్టు కానిస్టేబుల్స్, లైజాన్ ఆఫీసర్లు ఎన్. వీరబాబు, ఎం హరి గోపాల్ లు తదితరులు హాజరయ్యారు.

# పన్ను వసూలుపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కమిషనర్ శరత్‌చంద్ర



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 31/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో పన్నుల వసూలుకు అధికారులు చొరవతో పని చేయాలని కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర అన్నారు. బుధవారం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో కమీషనర్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాపర్టీ టాక్స్, నాన్ టాక్స్, ట్రేడ్ లైసెన్స్, అడ్వర్ టైస్మెంట్ టాక్స్ వసూలు పూర్తి స్థాయిలో చేయాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో సూపర్‌వైజరి అధికారులు, వార్డు అధికారులు, అందరూ ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ..

- కేటీఆర్ ది ముమ్మాటికీ మేనేజ్ మెంట్ కోటనే...
- చిల్లర రాజకీయాలు మానుకోవాలి.
- కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-31(అక్షరం న్యూస్)

కేటీఆర్ అధికారం కోల్పోయిన కూడా ఇంకా అధికారంలోనే ఉన్నామని అహంకారంతో దురంకార నికి నిరసనగా తెలంగాణ ప్రజలు అసహ్యించుకున్న కూడా అతని వైఖరిలో మార్పు లేకుండా మాట్లాడుతున్నాడని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు బుధవారం స్థానిక ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల.అధ్యక్షుడు యెల్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశానికి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం జరిగిన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ పార్టీ అయినా క్యాడర్ కాపాడుకోవాలని చూస్తారని, కానీ కేటీఆర్ ఇటీవల సిరిసిల్లలో ఒక సమావేశంలో పార్టీలో ఉండేవారు ఉంటారు పోయేవారు పోతారని మాట్లాడాలని అతని అహంకారం కు నిదర్శనము అన్నారు. అటువంటి వ్యక్తి 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ పునరీ కరణ పేరుతో వివిధ పార్టీల నుండి ఎందుకు చేర్చుకున్నారో సమాధానం చెప్పవలసిన అవసరం ఉందన్నారు .కేటీఆర్ అప్రాజస్వామిక వైఖరి వల్ల ఆయన విధివిధానాల వల్ల టిఆర్ఎస్ నాయకులు పార్టీని వీడారని మరికొంతమంది విడడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అన్ని మండలాల నుండి



దశలవారీగా టిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ వైఖరి నచ్చక కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని చివరికి రాజన్న సిరిసిల్ల జిల్లాలో టిఆర్ఎస్ లో ఒక ఐదుగురు మాత్రమే మిగులుతారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన, కాంగ్రెస్ పార్టీ పైన కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు మాట్లాడితే ఖబర్దార్ అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటల్లో అక్షర సత్యం ఉందని కేటీఆర్ ది ముమ్మాటికి మేనేజ్మెంట్ కోట అని, రేవంత్ రెడ్డి మెరిట్ కోట అని అన్నారు తెలంగాణ ఉద్యమంలో ఎలాంటి ఉద్యమంలో పాల్గొనకుండా అమెరికాలో ఉన్న కేటీఆర్ కెసిఆర్ కొడుకు అని సానుభూతితో గుర్తింపు పొందావని ఎద్దేవా చేశారు. మేము విద్యార్థి దశ నుండి అనేక ఉద్యమాలు చేసి అనేక లాఠీ దెబ్బలతోని ప్రజల పక్షాన నిలబడి రాజకీయాల్లో ఉన్నామని చెప్పుకొచ్చారు సర్వం త్యాగం చేసి తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన వాళ్లమని అకుంఠిత దీక్షతో తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని బడుగు బలహీన వర్గాల పార్టీ అని అన్నారు. ఉద్యమ సమయంలో తాను ఒక్కడినే ఉంటానని ప్రగల్బాలు పలికి అధికారంలో వచ్చినంక కొడుకుకు కేసీఆర్ అధికారం కట్టబెట్టాడన్నారు. కాపలా కుక్కలాగా ఉంటానని అధికారం రాగానే గుంటనక్కలుగా మారరాని అన్నారు, ఉద్యమ సమయంలో పనిచేసిన వాళ్లకు టిక్కెట్ ఇవ్వకుండా తన కొడుకు కేటీఆర్ కు టికెట్ ఇచ్చింది వాస్తవం కాదా అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థి దశ నుండి అనేక ఉద్యమాల్లో పాల్గొని విద్యార్థి నాయకునిగా ఎదిగి ఒక దశలో జెడ్పిటిసి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ,ఎంపీ స్థాయి వరకు ఎదిగాడని ,అతని పోరాటపడిన చూసి అతని శక్తి యుక్తులను చూసి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పదవి అప్పచెప్పింది అన్నారు. పని చేసిన వ్యక్తిని కించపరచడం సమంజసం కాదన్నారు. మెరిట్ వచ్చిన వారిని గుర్తించి కాంగ్రెస్ పార్టీ అనేక మందికి ఎమ్మెల్యే స్థానం కల్పించిందన్నారు కరీంనగర్ పార్లమెంట్ మాజీ ఎంపీ ఉన్న పొన్నం ప్రభాకర్ , ఎమ్మెల్సీ మహేష్ కుమార్, బల్మూరు వెంకట్, వంశీచందర్ రెడ్డి లాంటి వాళ్లు ఎన్ఎస్ యూ ఐ నుండి వచ్చిన వారేనని వారి యొక్క మెరిట్ ని గుర్తించి పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో అనేక పార్టీల పొత్తుతో గెలుపొందిన టిఆర్ఎస్ పార్టీ పదవి రాగానే ఆ పార్టీలపై విరుచుకుపడ్డారన్నారు ప్రజల సొమ్ముతో ప్రగతి భవనం కట్టాడని దానిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన భవనగా మార్చారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేము పాలకులం కాదని సేవకులం అన్నారని మీ యొక్క నియంతృత్వ పరిపాలన, అవినీతి పరిపాలన కొనసాగించారని అన్నారు. సంస్కారం, సఖ్యత కలిగిన ఉన్న మేము అహంకారపూరిత మాటలు మాట్లాడడం లేదని తెలంగాణ సంస్కృతి సభ్యతను తెలిసిన వారంనిఅన్నారు. కేటీఆర్ మాటలు దిగజారి మాట్లాడడం, చిల్లర రాజకీయాల ఆరోపణలు మానుకోవాలని సూచించారు ఐదు సంవత్సరాలు ప్రతిపక్ష పాత్ర పోషించి గుణపాఠాలు నేర్చుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి పాలకవర్గం అధికారులతో పాటు జర్నలిస్టులు కీలకం

**వహించారు సర్పంచ్**



ఓదెల/పెద్దపల్లి జనవరి 31(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని అబిడిపల్లి గ్రామంలో సర్పంచి పాలకవర్గం పదవి అయిపోయిన సందర్భంగా పాలకవర్గానికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ ఓజ్జా కోమలత శ్రీనివాస్ పాలకవర్గా సభ్యులు ఉప సర్పంచ్ తంగెళ్ల నరసింహారెడ్డి వార్డు సభ్యులు జింకిరి కోమల దొంగల లత మిసరగల తిరుపతి నాగుల మల్యాల సంతోష పంచాయతీ కార్యదర్శి యాసీన్ కి గ్రామపంచాయతీ సిబ్బందికి ఘనంగా షాలోలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు అదేవిధంగా ప్రతి పాత్రికేయ మిత్రుని కూడా శాలువలతో సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా సర్పంచ్ ఓజ్జా కోమలత శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీ ఏర్పడ్డ తర్వాత గ్రామానికి సేవచేయడం నా అదృష్టమని గడిచిన ఐదు సంవత్సరాలలో గ్రామ అభివృద్ధి కోసం పాలకవర్గం సభ్యులు మరియు అధికారులు తోపాటు జర్నలిస్టులు కూడా కీలకంగా వ్యవహరించారాని అన్నారు ఎందుకంటే గ్రామంలో చేసే అభివృద్ధి పనులు ప్రపంచానికి తెలియాలంటే అది కేవలం ఒక పత్రిక మరియు మీడియా ద్వారానే తెలుస్తుందని అదేవిధంగా అవయవ శరీర దానం గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేసిన విషయాన్ని ప్రపంచానికి తెలియజేసిన ఘనత విలేకరులకు దక్కిందని అన్నారు వారి సేవలు ఎప్పటికీ మర్చిపోను అని అదేవిధంగా గ్రామంలో పాలకవర్గం సభ్యులు ప్రతి అంశంలో వెన్నంటి ఉండి సలహాలు ఇస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామం వైపు తీసుకువెళ్లడం జరిగిందని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిగా గ్రామపంచాయతీ ఏర్పడ్డ అబిడి పల్లె గ్రామాన్ని నా సాయి శక్తుల అభివృద్ధి పరచామని ఇంకా అభివృద్ధిపరిచే కార్యక్రమం ఉందని అన్నారు అదేవిధంగా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు అంతర్గత సిసి రోడ్లు సెంట్రల్ లైటింగ్స్ సామూహిక మరుగుదొడ్లు స్మశాన వాటిక చెత్త సేకరణ షెడ్డు అదేవిధంగా గ్రామంలో 67 పెన్షన్స్ 39 వృద్ధాప్య 15 వితంతు 10 వికలాంగులు మూడు ఒంటరి మహిళల పెన్షన్లు ఇచ్చామని అన్నారు అదేవిధంగా మండలంలో ఉన్న ప్రతి అధికారి ప్రతి డిపార్ట్మెంట్ గ్రామానికి సహాయ సహకారాలు అందించి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించినందుకు వారికి ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు ఈ సందర్భంగా ప్రతి అధికారికి శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేణుకా దేవి ఎంపీడీవో జి సత్తయ్య ఎంపీ ఓ ఎండి వాజిద్ సూపర్డెంట్ శ్రీధర్ ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు ఐకెపి సి సి విజయ పంచాయతీ కార్యదర్శి అసిన్ గ్రామ సీఏ. జింకిరి కోమల కో ఆప్షన్ మలావేనా మల్లయ్య మలవేన స్వరూప జింకిరి శ్రీనివాస్ తో పాటు డీలర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు మద్దెల నరసయ్య బిక్కు నాయక్ తో పాటు ప్రజలు పాల్గొన్నారు

# మానకొండూరు మండలం సర్పంచులను సన్మానించిన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

కరీంనగర్, తిమ్మాపూర్ జనవరి 31 (అక్షరం న్యూస్)

మానకొండూర్ మండలంలోని సదాశివపల్లిలోని మీనాక్షి ఫంక్షన్ హాల్లో బుధవారం సర్పంచుల పదవీకాలం ముగుస్తుండడంతో స్థానిక జడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్ లకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు లు హాజరై సర్పంచులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ...నిజాన్ని నమ్మకుండా చేసి..కాంగ్రెస్ పార్టీ అబద్దాలు ప్రచారం చేసి ఓట్లు దండుకుందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, 2014 లో ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసిఆర్ ముఖ్యమంత్రిగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిందని, 2014 నుండి 2023 వరకు లక్ష అరవై వేల ఉద్యోగాలను ప్రభుత్వం ఇచ్చిందని, ఏ శాఖలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో కూడా తెలిపామన్నారు.42 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాత పరీక్ష ద్వారా పరీక్ష పెడితే వారికి ఉద్యోగం వచ్చే ముందు కోర్టులో కేసు పడిందని, ఇంకా 32,000ల ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసేది ఉన్నదని తెలిపారు. రెండు లక్షల 32 వేల ఉద్యోగాలకు లక్ష 63వేల ఉద్యోగాలను బీఆర్ఎస్ ప్రభుత్వం భర్తీ చేసిందని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం



ఏది చేయలేదని ప్రతిపక్షాలు చెప్పిన మాటలను యువత నమ్మిందని అన్నారు.మేము భర్తీ చేసిన 1,60,000 ఉద్యోగాలకు జనవరి నెలలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలు ఇవ్వలేదా అని పత్రికా ముఖంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నామని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయలేదని ఇప్పుడు మేము భర్తీ చేసిన ఉద్యోగాలకు నీవే స్వయంగా జీతాలు ఇస్తున్నావని గుర్తు చేశారు.గడిచిన బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గ్రామాల శుభ్రత విషయంలో దేశంలోనే మన తెలంగాణకు సంబంధించిన అనేక గ్రామాలకు అవార్డులు, బహుమతులు వచ్చాయని, గ్రామాన్ని అభివృద్ధి చేసే విషయంలో ఇప్పటివరకు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రస్తుత సర్పంచులు ఎన్నో బాధలు అనుభవించి కూడా గ్రామ అభివృద్ధికై పాటుపడ్డారని కావున నేటితో సర్పంచుల పదవి కాలం ముగుస్తున్నందున ప్రజలకు ఇప్పటి వరకు చేసిన కృషికి సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్ లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**రఘునాథపాలెం మండల కాంగ్రెస్ ఇంచార్జ్ రోడ్డు 3వ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్..**



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 31 /అక్షరం న్యూస్ :/ శాసనమండలికి సంబంధించి నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్ట భద్రుల నియోజకవర్గం నుంచి త్వరలో జరగనున్న ఎన్నికల కోసం పట్టభద్రులు తమ ఓట్లను నమోదు చేసుకోవాల్సిందిగా రఘునాథపాలెం మండల కాంగ్రెస్ ఇంచార్జ్ మూడో డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదైనా డిగ్రీ పూర్తి చేసి మూడు సంవత్సరాలు పూర్తయిన వారందరూ తప్పనిసరిగా ఓట్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన వారు కూడా మళ్లీ ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .ఆరో తేదీ లోపు తమ పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు.

## వాటర్ ప్లాంట్ ఓపెనింగ్ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ జనవరి 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి క్రషర్ నగర్ లో బుధవారం వాటర్ ప్లాంట్ ను రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శుద్ధ తాగునీరు సౌకర్యాన్ని కల్పిస్తున్న ఎమ్మెస్ ప్లాంట్ యజమానులకు మరియు ప్లాంట్ వర్కర్స్ కు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్టిపిసి పట్టణ అధ్యక్షులు ఎండి ఆసిఫ్ పాషా కార్పొరేటర్ మహంకాళి స్వామి ,మాజీ కౌన్సిలర్ ఈసంపల్లి అంజులు, 21వ డివిజన్ కార్పొరేటర్ సలీం , మాజీ కార్పొరేటర్ రాజి రెడ్డి ఎన్ టి పి సి నాయకులు భరత్ అదేవిధంగా ఎన్టిపిసి యూత్ కాంగ్రెస్ నాయకులు ముచ్చకుర్తి రమేష్, సలీం,అబ్బాస్ వివిధ విభాగాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

**- మాజీ సర్పంచ్ మాదాసు సతీష్**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జనవరి 31 అక్షరం న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ సర్పంచ్ మాదాసు సతీష్ అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు కృషితో మండల కాంగ్రెస్ నాయకుల శ్రమ ఫలితమే హుస్సేన్ మియా వాగులో నీళ్లు వస్తున్నాయని బుధవారం హుస్సేన్ మియా వాగు నీళ్లను మాదాసు సతీష్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయ రమణారావు కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు అహర్నిశలు వాగులో నీళ్లు రావడానికి నిరంతరం శ్రమించారని శ్రమ ఫలితమే ఈరోజు నీళ్లు వస్తున్నాయని రైతులకు రెండు పంటలకు సరిపడా నీళ్లు ఇస్తున్నామని రైతులు అధైర్య పడవద్దని పంట పొలాలు వేసుకుంటున్నారని. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే నీళ్లు రావని కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేసేవారు హుస్సేన్ మియా వాగులోకి వచ్చి చూడాలని చెప్పడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రైతులను అన్ని విధాలుగా ఆదుకునే ప్రయత్నం చేస్తున్నదని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కేతుపల్లి నరసింహారెడ్డి, అనుముల జెసిపి నర్సయ్య, మేడిద సతీష్, జునుమాల కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రహరీ నిర్మాణంకు భూమి పూజ



**జ్యోతి నగర్ జనవరి 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** స్థానిక తొమ్మిదవ డివిజన్ జనగామ గ్రామంలో గౌడ కుల దేవత అయినటువంటి శ్రీ రేణుకా దేవి ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణం కొరకు రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ బుధవారం భూమి పూజ చేశారు. ఏసీడీపీ నిధుల నుండి 5 లక్షల రూపాయలను కేటాయించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ హాజరై భూమి పూజ చేసి ప్రారంభించారు. గౌడ కుల బాంధవులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంకాళి స్వామి కార్పొరేటర్లు వేగోళపు రమాదేవి- శ్రీనివాస్ గౌడ్ (గంగ శ్రీను) దాతు శ్రీను కవితా సరోజిని మరియు గౌడ సంఘ సభ్యులు కుల బాంధవులు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## చైర్ పర్సన్ అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం



**పెద్దపల్లి టౌన్ జనవరి 31 అక్షరం న్యూస్:** పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది ఇట్టి సాధారణ సమావేశంలో 27 ఏజెండా అంశంలలో 27 అంశాలను మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది ఇందుకు గాను కౌన్సిల్ సభ్యులకు మరియు కోఆప్షన్ సభ్యులకు చైర్ పర్సన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ వైస్ చైర్ పర్సన్ నాజ్మిన్ సుల్తానా మోబిన్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## కిరాణా దుకాణంలో అగ్ని ప్రమాదం

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 31 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలోని కిరాణా దుకాణంలో షార్ట్ సర్క్యూట్ తో మంగళవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగి దుకాణం పూర్తిగా దగ్ధమైంది. గ్రామస్తుల వివరాల మేరకు మల్లారం గ్రామానికి చెందిన పెద్ది లక్ష్మయ్య అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా కిరాణా దుకాణం నడుపుతున్నాడు. మంగళవారం అర్ధరాత్రి దుకాణం నుంచి మంటలు వస్తున్నట్లు గమనించిన గ్రామస్తులు లక్ష్మయ్యకు సమాచారం ఇచ్చారు. అతను వచ్చి చూడగా దుకాణం పూర్తిగా మంటల్లో కాలిపోయింది. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేయగా, సిబ్బంది ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. సుమారు రూ.2 లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు.



# అన్ని విభాగాల అధికారులు యూనియన్ ప్రతినిధులతో | మల్టీ డిపార్ట్మెంట్ సమీక్ష సమావేశం

**- ఆర్‌జివన్ జిఎం చింతల శ్రీనివాస్**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 31/అక్షరం న్యూస్:** ఆర్.జి1ఏరియాలోని అన్ని విభాగాల శాఖాధికారులు, యూనియన్ ప్రతినిధులతో బుధవారం జిఎం కార్యాలయం లో మల్టి డిపార్ట్మెంట్ సమీక్షా సమావేశం లో ఆర్.జి.1ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు.ఆర్జీ-1 లోని అన్ని విభాగాల అధికారులు,గుర్తింపు సంఘం ప్రతినిధులతో జియం చింతల శ్రీనివాస్ మల్టి డిపార్ట్మెంట్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ అర్జి.1లో సంస్థ పురోభివృద్ధికి సాధించవలసిన అంశాల గురించి తెలియజేస్తూ మన సంస్థ,మన గని,మన భాధ్యతలను వివరించే ఇట్టి మల్టి డిపార్ట్మెంట్ సమావేశం నిర్వహించడం ద్వార తమ వంతుగా ప్రతి ఒక్కరు వివిధ సలహాలు ఇవ్వడం జరిగుతుందని తెలిపారు. ప్రధానంగా ప్రతి ఒక్కరు అంకితబావం,సమిష్టి కృషి తో నాణ్యతతో కూడిన రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతను ప్రణాళికలల ద్వార సాధిస్తే సంస్థ లాభాల భాటలో పయనిస్తుందని తెలిపారు.సంస్థ పురోభివృద్ధిలో దూసుకపోయినపుడు సంక్షేమాభివృద్ధి కూడా సాధ్యపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఐఇడి డిజీయం అంజనేయులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార తెలియజేస్తూ సింగరేణి లోని గనులు వాటి పని తీరు విధానల గురించి వివరించారు.ఉత్పత్తి,ఉత్పాదకత,బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తరలింపు,నెలల వారిగా నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి,రవాణా సాదించుటకు ప్రణాళికల గురించి వివరించారు.ఈ ఆర్థిక సంవత్సరం ఆర్ జి 1 ఏరియాకు నిర్ధేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికల గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎఐటియుసి గుర్తింపు సంఘం బ్రాంఛి సెక్రటరీ నాయకులు రంగు శ్రీనివాస్,అన్ని గనుల ఫిట్ సెక్రటరీలు,అధికారులు,ఏరియా ఇంజనీరు రాంమూర్తి,ఏజీఎం పర్సనల్ లక్ష్మి నారాయణ,ఏజంట్ చిలుక శ్రీనివాస్, జీడికే ఓసీ 5 పిఓ కె.చంద్ర శేఖర్, డివైసియంవో కిరణ్ రాజ్ కుమార్,ఫైనాన్స్ డిజియం ధనలక్ష్మి భాయి,అధికారులు ఆంజనేయులు,రాజం, శ్రీధర్,శ్రీనివాస్, మేనేజర్స్ నెహ్రూ,రమేశ్ కుమార్, అనిల్ గబాలే,తిరుపతి,ఎస్.ఈ (ఈ,ఏం) దాసరి శ్రీనివాస్,సీనియర్ సెక్యూరిటి అధికారి వీరారెడ్డి అన్ని గనుల సంక్షేమాదికారులు తదితరులు పాల్గొన్నారు.



# దళిత బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో గద్దర్ జయంతి వేడుకలు

**- మెదక్ జిల్లా కు, గద్దర్ పేరుగా మార్చాలని డిమాండ్..**

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 31(అక్షరం న్యూస్):** నమ్మిన సిద్ధాంతం, సమాజ శ్రేయస్సు కోసం కట్టుబడి తన జీవితం అంకితం చేసిన ఉద్యమకారుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ 75వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో దళిత బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత ఐక్యవేదిక నాయకులు మాట్ల వెంకటస్వామి అధ్యక్షతన జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్, చత్రపతి సాహు మహారాజ్, పెరియార్ నారాయణ గురు, రామస్వామి నాయకర్, కాన్షిరాం బాటలో నడిచిన ప్రజా యుద్ధనౌక గద్దర్, ఆయన జన్మించిన మెదక్ జిల్లాను గద్దర్ జిల్లాగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమాజంలో పేరుకు పోయిన అవినీతి, అన్యాయాలు, అణిచివేత, దోపిడి, కుల వివక్ష, బానిసత్వం, పేదరికం మహిళలపై జరుగుతున్న అగత్యాలు, బాలకార్మిక వ్యవస్థ, శ్రమదోపరి, మధ్యపాన నిషేదం లాంటి అనేక ఆంశాలను రూపుమాపడానికి కాలుకు గజ్జ కట్టి ప్రజలను చైతన్యపరిచారని గుర్తు చేశారు. హైదరాబాద్ లో ట్యాంక్ బండ్ పై గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డ్యాగల సారయ్య, కండే సుధాకర్, ఊస కోయిల ప్రకాష్, స్టాలిన్, కండె రమేష్, తూముల సదానందం, రేణిగుంట్ల బిక్షపతి, నాగిళ్ల చందర్, తాళ్లపల్లి మధుకర్, అంబాల చక్రపాణి, కండే చక్రపాణి, కదారి బాబు, తాళ్లపల్లి అయిలయ్య, పార్నందుల సురష్, బొల్లంపల్లి ప్రకాష్, మాడుగుల ప్రభాకర్, మాడుగుల గోపి, శ్రీరామోజు సమ్మయ్య, కొమ్ములు నగేష్, తదితరులు పాల్గొనారు..



# పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు రవికుమార్**

**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ జనవరి 31 అక్షరం న్యూస్:** డివిజన్ లోని బిజెపి పార్టీ కార్యాలయం లో కార్యకర్తలతో సమావేశం లో పాల్గొని దిశ నిర్దేశం చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్గా,గావ్ చేలో అభియాన్, కార్యక్రమం ఇంచార్జి లివన్నాల వెంకటరమణ హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ దేశ ప్రధాని పథకాలను గ్రామ స్థాయిలో, బూత్ అధ్యక్షులతో ప్రజలకు తెలియచేయాలనీ వచ్చే పార్లమెంట్, %మీాజ% లో బీజేపీ గెలిచే విదంగా కార్యకర్తలు పనిచేయాలని ఆదేశించడం జరిగింది. అదేవిదంగా భారతీయ జనతా పార్టీ లోకి నర్సంపేట పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్ అధ్యక్షతన మహిళలు మామిడి హైమవతి,ఆడెపు సంధ్య రాణి, పార్టీలోకి కండువా కప్పి హహ్వానిచడం జరిగింది. అదేవిదంగా సర్వపురం సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ, బీజేపీ లోకి జిల్లా అధ్యక్షుల సమక్షంలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమం లో నియోజకవర్గం కన్వీనర్ వడ్డెపెల్లి నరసింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి ప్రతాప్ పుట్ట కవిత, పార్లమెంట్ కో కన్వీనర్ రామచేందర్ రెడ్డి, త్రిలోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిపసాద్,గట్టికొప్పుల రాంబాబు జిల్లా అధికార ప్రతినిధి,మల్యాల సాంబమూర్తి,పంజాల రాము, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దామరుప్పల శేఖర్ ఖానాపూర్ మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, నల్లబెల్లి మండల అధ్యక్షులు రేవూరి నరసింహారెడ్డి,బీజేవైఎం నాయకులు మనీష్, గూడూరు సందీప్, యువ మోర్చా నల్ల వెళ్లి మండల అధ్యక్షులు సాయి నెక్కొండ యువమోర్చా మండల అధ్యక్షులు అనిల్ కుమార్ నర్సంపేట ప్రధాన కార్యదర్శిలు ఠాగూర్ విజయ్ సింగ్ సామల ప్రవీణ్ సప్తగిరి, వెంకట్ వివిధ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా బాద్యులు, బూత్ అధ్యక్షులు, మోర్చా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# పదవి విరమణ పొందుతున్న వారిని సన్మానించిన జీఎం చింతల శ్రీనివాస్





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 31/అక్షరం న్యూస్:** రామగుండం ఏరియా1జీఎం కార్యాలయంలో పని చేసి బుధవారం పదవి విరమణ పొందుతున్న జిఎం సేఫ్టి ఆర్.జి.రీజియన్ సధనాల సాంబయ్య,ఏజిఎం సివిల్ క్వాలిటి పి.ప్రసాద్ రావు,వేముల మల్లీశ్వరి జనరల్ మజ్దూర్,పర్సనల్ డిపార్ట్ మెంట్ లను రామగుండం ఏరియా -1 జీఎం కార్యలయం నందు జీఎం చింతల శ్రీనివాస్ చేతుల మిధుగా పూలమాల లు శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేసి వారు చేసిన పనులను కొనియాడారు. ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్నలను పొందారని, పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందుతారని, వారి శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. అనంతరం వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు కుటుంబ సభ్యులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిఎం క్వాలిటి కే.వి. రావు, ఏజీఎం పర్సనల్ లక్ష్మి నారాయణ, సీనియర్ పిఒ బంగారు సారంగాపాణి, ఎఐటియుసి ప్రతినిది రాజు, సిఏంఒఏఐ ట్రేజరర్ క్రాంతి కుమార్ ఇతర అధికారులు పాల్గోన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభం

- పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి రూరల్ జనవరి 31 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం, బ్రాహ్మణపల్లి గ్రామంలో యం.జి.ఎన్.ఆర్.ఇ.జి. ఎఫ్ నిధులు ?20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనన్ని ప్రారంభించారు. అప్పన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతనంగా చైర్మన్ ఎన్నికైనా చింతపండు సంపత్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంటా విజయరమణా రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక వారితో పాటు 10 మంది డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిక కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే విజయరామణ రావు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మల్లేశం,ప్రభుత్వ అధికారులు, జడ్పీటీసీ, బండారు రామ్మూర్తి, సందవెన రాజేందర్, ఏడ్లి శంకర్, ఉప్పు రాజు, ఎంపిటిసి నిర్మల శ్రీనివాస్ ,సుత్రు ప్రమేష్, విజయ్, రాజేశం, కిషన్ , వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరాం ను అడ్డుకోవడం ఆమానిసమ్

- ఐలయ్య యాదవ్



**ఓదెల/పెద్దపల్లి జనవరి 31(అక్షరం న్యూస్):** తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరామును టిఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడం అమానుషమని మండిపడ్డ ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా కోలనూర్ రైల్వే గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ ని అడ్డుకోవడం సిగ్గుచేటు అని అన్నారు దాసోజు శ్రావణ్ చేతగాక కోర్టుకు వెళ్లి అడ్డుకోవడం తగదు అని మా ఉద్యమకారుల పోరానికి గుండెకాయ ప్రొఫెసర్ కోదండరాం సారు ప్రజా సంఘాలు పార్టీలకతీతంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆనాడు ప్రగతి భవన్ లోపలికి పోనివ్వకుండా అడ్డుకున్న చరిత్ర గత ప్రభుత్వానిది అని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారునికి ప్రొఫెసర్ కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ ప్రకటించి గౌరవించారు గద్దర్ కుటుంబానికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఆయన విగ్రహాన్ని హైదరాబాదులో నెలకొల్పి గొప్పగా చాటుకున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యమకారులకు అండగా ఉండటాన్ని టిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు ఈ కార్యక్రమంలో జంగం కొమురయ్య యాదవ్, జిగురు రాజేందర్, పెద్దిరెడ్డి భగవాన్ రెడ్డి బండారిచంద్రయ్య, జంగం రాజ కొంరయ్య, కనుకుట్ల కనకయ్య, యాదగిరి స్వామి, డివిడి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నపేట వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా చింతపండు సంపత్



**పెద్దపల్లి రూరల్ జనవరి 31 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం అప్పన్నపేట వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్గా చింతపండు సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పెద్దపల్లి డిసిఓ శ్రీ మాల ప్రకటించారు. వ్యవసాయ సహకారం సంఘం పరిధిలో ఇటీవల గతంలో చైర్మన్గా ఉన్న దాసరి చంద్ర రెడ్డి పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఇందులో మెజారిటీ సభ్యులు అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయడంతో దాసరి చంద్రారెడ్డి చైర్మన్ పదవి నుండి ఉద్రిక్తలయ్యారు. ఆ తర్వాత మెజారిటీ సభ్యులు వైస్ చైర్మన్ గా ఉన్న చింతపండు సంపత్ ను ఏకగ్రీవంగా చైర్మన్గా మెజార్టీ సభ్యులు ఎన్నుకున్నారు. బుధవారం అప్పన్నపేట వ్యవసాయ సహకారం సంఘం చైర్మన్ గా చింతపండు సంపత్ ఎన్నికైనట్టు జిల్లా వ్యవసాయ సహకార సంఘం అధికారి శ్రీ మాల అధికారికంగా ప్రకటించారు.

## పాలన పరుగులు పెట్టాలి.. అధికారులు మొద్దు నిద్రను వీడాలి

- ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందేలా దృష్టి సారించాలి.
- లబ్ధి చేకూరలేదని ఫిర్యాదు అందితే అధికారుల్నే బాధ్యులను చేస్తాం.
- రెవెన్యూ, గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- 59, 60, 1వ డివిజన్లలో ఆకస్మిక పర్యటన
- బైక్ పై కలియతిరుగుతూ సమస్యల పరిశీలన



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 31 /అక్షరం న్యూస్ :** పాలన పరుగులు పెట్టాలనే లక్ష్యంతో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అడుగులు ముందుకు వేస్తున్నారు. ప్రధానంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలో తరచూ ఆకస్మిక పర్యటనలు చేస్తూ ప్రభుత్వ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా 59వ డివిజన్ దానవాయిగూడెం, 60వ డివిజన్ రామన్నపేట ఒకటవ డివిజన్ కైకొండాయిగూడెంలో బుధవారం ఉదయం 06.45 నిమిషాల నుంచి ఆకస్మాత్తు పర్యటన చేశారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి ద్విచక్రవాహనంపై ఆ డివిజన్లన్నీ కలియతిరిగారు. ప్రధానంగా దానవాయిగూడెం రామన్నపేట డివిజన్లలోని డంపింగ్ యార్డు ఇళ్లు రోడ్ల సమస్యలను పరిశీలించారు. కైకొండాయిగూడెంలో శ్మశాన వాటిక సెంట్రల్ లైటింగ్ డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని గుర్తించారు. వీటితో పాటు మరికొన్ని సమస్యలను స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. వీటన్నింటినీ వీలైనంత త్వరగా పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో ఏ ఒక్కరూ ఇబ్బందులు పడకుండా చూడటమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

**పరుగులు పెట్టిన అధికారులు**

ఉదయాన్నే డివిజన్లలో మంత్రి పొంగులేటి పర్యటన ఉందని ఆకస్మిక సమాచారం అందడంతో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో పాటు ఆయా శాఖల అధికారులు ఉరుకులు పరుగులు పెట్టారు. ద్విచక్ర వాహనంపై కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి డివిజన్లలో కలియ తిరుగుతూ స్థానిక ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి చొరవ చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు మొద్దు నిద్ర వీడి ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందేలా దృష్టిసారించాలని సూచించారు. ఏ ఒక్క అర్హుడూ తనకు ప్రభుత్వ ఫలం అందలేదని ఫిర్యాదు చేసినా దానికి అధికారుల్నే బాధ్యులను చేస్తామని హెచ్చరించారు. మంత్రి పర్యటనతో తమ డివిజన్లలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# ఎన్టిపిసిలో ఇద్దరు అధికారుల పదవి విరమణ వేడుకలు





**జ్యోతి నగర్ జనవరి 31 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఎన్టిపిసి రామగుండం లో ఉద్యోగం చేస్తూ పదవి విరమణ పొందిన జనరల్ మేనేజర్ అలోక్ చంద్ర ఠాకూర్, సీనియర్ మేనేజర్ ప్రభాస్ చంద్రజా కు యాజమాన్యంఘనంగా వీడ్కోలు పలికింది. ఉదయం అంబేద్కర్ పార్కులో వీళ్ళిద్దరూ మొక్కలు నాటారు. రామగుండం ఎన్ టి పి సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సిగ్ధర్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఎంజే నాయుడు ప్రధాన కార్యదర్శి సోమల భూక్య ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం కాకతీయ ఫంక్షన్ హాల్లో జరిగిన పదవి విరమణ వీడుకోలు సమావేశంలో అధికారులు ఇద్దరినీ ఘనంగా సత్కరించారు కేదార్ రంజన్ పాండు వీడ్కోలు పొందిన అధికారులకు శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు. ఎన్టిపిసి లో వారు చేసిన సేవలు మర్చిపోలేనివని అన్నారు. ఈ సందర్భంగా తోటి అధికారులు అధికారుల సంఘం నాయకులు కూడా వారిని సన్మానించారు

# నిధులు లేకపోయినప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆగవు....





**- తల్లాడలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన... ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**



**ఖమ్మం/ తల్లాడ జనవరి 31 (అక్షరంన్యూస్):** గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆగిపోతాయని అప్పటి బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేశారని, వాటన్నిటిని పటాపంచలు చేసి నిధులు లేకపోయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరంతరం కొనసాగిస్తుందని సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం తల్లాడలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. తల్లాడ తహాశీల్దార్ రవికుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. అనంతరం ఆమె పలువురు సర్పంచులను శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు పొట్టేటి సంధ్యారాణి, మారెళ్ళ మమత, ఎంపీటీసీలు దగ్గుల రఘుపతి రెడ్డి, చల్లా తిరుమల దేవి, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, పంచాయతీరాజ్ ఏఈ అశోక్, ఆర్ఐలు శ్రీనివాస్ చారి, భాస్కరరావు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# దళితబంధు కొనసాగింపుపై నీలినీడలు

- ఎలాంటి స్పష్టత ఇవ్వని కాంగ్రెస్ సర్కార్.
- దళిత కుటుంబాల్లో సందిగ్ధం.
- కొనసాగించాలని వెల్లువెత్తుతున్న వినతులు.
- పెండింగ్ ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలి.
- మద్దెల దినేష్.









**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 31/అక్షరం న్యూస్:** గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబందు పథకాన్ని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబందు,ఆసర పెన్షన్ పథకాల వలె ఏ విధంగా అమలు చేస్తుందో అదే విధంగా దళితబందు పథకం కూడా అలానే అమలు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన దళితబంధు పథకంపై నేడు నీలినీడలు అలుముకున్నాయని,ఈ పథకం కొనసాగింపుపై కాంగ్రెస్ సర్కార్ ఎలాంటి ప్రకటనలూ చేయకపోవడంతో దళిత కుటుంబాల్లో సందిగ్ధత నెలకొన్నదని మద్దెల దినేష్ పేర్కొన్నారు.

పథకం కొనసాగింపుపై కాంగ్రెస్ సర్కార్ ఎలాంటి ప్రకటనలూ చేయకపోవడంతో దళిత కుటుంబాల్లో ఆందోళనలు నెలకొన్నదన్నారు.ఏదేమైనా దళితబంధు పథకాన్ని కొనసాగించాల్సిందేనంటూ అన్ని జిల్లాలలో కలెక్టర్,సంబంధిత అధికారులకు వినతులు వెల్లువెత్తుతున్నాయన్నారు.కేసీఆర్ సర్కార్ మొదటి విడుత లబ్ధిదారులకు అందించిన ఆర్థికసాయంతో తమకు నచ్చిన వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా రాణిస్తున్నారని, ఇక రెండో విడుత కోసంకొంతమందిని కేసీఆర్ ప్రభుత్వం లబ్ధిదారుల ఎంపికను చేపట్టింది ఇంతలోనే ఎన్నికల కోడ్ రావడంతో రెండో విడుత ప్రక్రియ అర్ధాంతరంగా నిలిచిపోయిందన్నారు. దళితబంధును కొనసాగించేందుకు కాంగ్రెస్ సర్కార్ సుముఖంగా ఉందా లేదా అని దళిత కుటుంబాల్లో సందిగ్ధం ఏర్పడిందన్నారు.దళితబంధు పథకంపై ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలనే డిమాండ్ యావత్ దళిత కుటుంబాలు నిరసనల జ్వాల వెల్లువెత్తుతున్నదన్నారు.ప్రస్తుత ప్రభుత్వం మాత్రం ఈ పథకం అమలుకు సానుకూలంగా ఉంద లేదా అనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయని, గత ప్రభుత్వం ఎస్సి కార్పొరేషన్ రుణాల ఉసే ఎత్తలేదని, కనీసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయిన ఇటు దళిత బంధు పథకం అమలు కానీ పెండింగ్ లో ఉన్న ఎస్సి కార్పొరేషన్ రుణాలు విడుదల చేయాలని దళితుల నుండి డిమాండ్లు వ్యక్తమౌతున్నాయి అన్నారు. అయిదు సంవత్సరాల క్రితం ఎస్సి కార్పొరేషన్ నిధులకు దరఖాస్తు చేసుకొని ఇంటర్వ్యూ లో ఎంపికయినా లబ్దిదారులను అధికారులు ఎవ్వరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సిలపై వివక్ష చూపడం సరికాదన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం దళితబందు పథకం పేరుతో ఎస్సి కార్పొరేషన్ నిధులు మొత్తానికేమర్చిపోయిందని ,ఇక ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమో అటు దళితబందు కానీ ఇటు ఎస్సి కార్పొరేషన్ నిధుల ఉసేఎత్తకపోవడం బాధాకరం అని ఇప్పటికైనా దళితుల పై ఎలాంటి వివక్ష చూపకుండా దళితుల పథకాలు నిర్వీర్యం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని దినేష్ కోరారు.

## వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల కోఆర్డినేషన్ మీటింగ్ లో భద్రాచలం ఏ ఎస్ పి పరతోష్ పంకజ్ ఐపీఎస్



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జనవరి 31/ అక్షరం న్యూస్ :** ఏ ఎస్ పి పరతోష్ పంకజ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణ వాసులకు మరియు భక్తులకు మెరుగైన సౌకర్యాల ఏర్పాటు కోసం కోఆర్డినేషన్ మీటింగ్... వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో .... ఏఎస్పీ ఆఫీస్ లోని మీటింగ్ హాల్ లో దేవాదాయ, రెవిన్యూ, రోడ్డు ట్రాన్స్ పోర్ట్, ఎక్సైజ్, ట్రాఫిక్ పోలీస్, ఆర్ అండ్ బి గ్రామపంచాయతీ శాఖలు కోఆర్డినేషన్ మీటింగులో పాల్గొని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు , సూచనల పై చర్చించడం జరిగింది..ముఖ్యంగా, భద్రాచలం దేవస్థానమునకు విచ్చేయుచున్న భక్తులకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయుట, రోడ్డు స్థలాల ఆక్రమణ తొలగించుట, ట్రాఫిక్ సమస్యలను అధిగమించుట, గుడి చుట్టూ 100 మీటర్ల పరిధిలో బెల్ట్ షాపులను తొలగించుట, ప్రమాదకర డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ మరియు నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టుట, ప్రైవేటు లాడ్జిలు షాపులు మరియు హాస్పటల్ వారు తమ స్వతహాగా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకొనుట, టాయిలెట్స్ బాతింగ్ స్టాల్, మరియు మహిళలు బట్టలు మార్చుకోవడానికి షెడ్ లు ఏర్పాటు చేయుట, కరకట్ట వద్ద త్రాగునీరు ఏర్పాటు చేయుట, గుర్తింపు లేని లాడ్జిలను మూసివేయుట, పశువుల అక్రమ రవాణా నిరోధించి గోషాలను ఏర్పాటు చేయుట, యూపీ రోడ్, బ్యాంక్ స్ట్రీట్ , మజీద్ రోడ్, ఓల్డ్ వెజ్ మార్కెట్, ఓల్డ్ ఎల్ ఐ సి ఆఫీస్, రాజవీది లలో పగటిపూట ట్రాన్స్పోర్ట్ వెహికల్ ల నిరోధించుట..ఇట్టి కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రహిమునిస్తా బేగం, ఎం వి ఐ తిరుపతి , గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, ఆర్ అండ్ బి డి ఈ హరిలాల్ , టెంపుల్ ఈ ఈ రవీంద్ర నాథ్, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, ఎస్ఐ మధు ప్రసాద్, పివిఎన్ రావు, మరియు విజయలక్ష్మి, ఇంకా ప్రెస్ మిత్రులు పాల్గొన్నారు.

# గోపాలపేటలో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి





**- సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు ఆధ్వర్యంలో అపూర్వస్వాగతం..**
**- సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే ..**

**ఖమ్మం/తల్లాడ జనవరి 31 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని గోపాలపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్, లైబ్రరీలను సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ ను నిర్మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతోందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. నా గెలుపుకు కృషి చేసిన మండల ప్రజలందరికీ ఆమె పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తొలుత ఎమ్మెల్యేకు గ్రామస్తులు కోలాటం, డప్పు వాయిద్యాలు నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం నేటితో సర్పంచ్ కాలం గడువు ముగిసిన ముగ్గురు సర్పంచులు నల్లమోతు మోహన్ రావు, మారేళ్ళ మమత, ఆదురి దాసు రావులను సన్మానించి సత్కరించారు. తెదేపా మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వర రావు దంపతులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జడ్పిటిసి దిరిశాల ప్రమీల, ఎంపీవో కొండపల్లి శ్రీదేవి, పంచాయతీరాజ్ ఏఈ అశోక్, ఎస్సై కొండలరావు, ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, ఎంపీటీసీ కొమ్మినేని విద్యాసాగర్, కాంగ్రెస్ నాయకులు కాపా సుధాకర్, దగ్గుల నాగిరెడ్డి, ఉపసర్పంచ్ చల్లగుండ్ల కృష్ణ, నాయకులు మారెళ్ళ మల్లికార్జునరావు, గోపిశెట్టి వెంకటేశ్వరావు, వడ్డె రామారావు, గణేశుల రవి, ఎర్రి నరసింహారావు, మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, తూము వెంకటనారాయణ, దిరిశాల దాసు రావు, కొమ్మినేని శ్రీనివాసరావు, వార్డు నెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట...

**- ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తాం...**
**- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ బ్యాంకు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మురళి నాయక్...**



**మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 31/అక్షరం న్యూస్:** సహకార సంఘాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎన్నికలలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు.బుధవారం నాడు మండలంలోని విలేజ్ కేసముద్రం గ్రామంలో నాబార్డ్ నిధులు 42 లక్షల భారీ వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ బ్యాంకు,గోదామును డిసిసిబి అధ్యక్షులు మార్నేని రవీందర్ లతో కలిసి మహబూబాబాద్ శాసనసభ్యులు డా.మురళి నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారం అని ఇలాంటి కీలకమైన రంగానికి సేవలందించడంలో పిఏసిఎస్ లదే ముఖ్యపాత్ర అన్నారు.రైతులు ఆర్థికంగా చితికిపోకుండా సహకార సంఘాలు ఎంతో తోడ్పాటు అందిస్తున్నాయని చెప్పారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు రుణాలను ఇవ్వడమే కాకుండా వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు.సహకార సంఘాలను మరింత పోలోపేతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అవసరమైన నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీరమై ఉన్నాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాలను చైతన్యపరిచే అనేక రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు.సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్పకాలిక,దీర్ఘకాలిక రుణాలతో పాటు ఎరువులు పురుగుల మందులు అందజేయడమే కాక రైతులు తమ పంటను నిలువ చేసుకునేందుకు సహకార సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున లక్షల రూపాయల బడ్జెట్తో గోదాములు నిర్వహించామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో నేడు సహకార సంఘాలు రైతులకు అండగా నిలువనున్నాయన్నారు.సహకార సంఘాలను వాణిజ్యపరంగా కూడా అభివృద్ధి చేస్తూ తెలంగాణ రాష్ట్రం దేశంలో ఆదర్శంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.రైతులు సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మద్రి రంగారావు,దీకొండ వెంకన్న,అంబటి మహేందర్ రెడ్డి,ఎన్నమల ప్రభాకర్,సట్ల వెంకన్న,అల్లం నాగేశ్వరరావు,దస్రు నాయక్,గంట సంజీవరెడ్డి, వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బానోతు వెంకన్న వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 16న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- భారత గ్రామీణ బంధుతో మోడీ గద్దె దిగడం ఖాయం**
**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జే రమేష్**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /జనవరి 31/ అక్షరం న్యూస్ :** ఒకవైపు కార్మికుల హక్కులను చట్టాలను తుంగలోకి తొక్కుతూ మరోవైపు రైతులను వ్యవసాయ కార్మికులను వ్యతిరేక చట్టాలను రూపొందిస్తూ ప్రజా వ్యతిరేక పాలనను అవలంబిస్తున్న నరేంద్ర మోడీని గద్దె దింపేందుకు కార్మికులు కర్షకులు ఐక్యంగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ బంధును విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు పట్టణంలోని చంద్రరావు భవనంలో జరిగిన సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం విస్తృస్థాయి జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజలకు మతం అనే మత్తుమందు చల్లి నరేంద్ర మోడీ పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. కనీస వేతనం అమలు కోసం కార్మికులకు సామాజిక భద్రత కోసం అదేవిధంగా రైతులు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 16న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను కార్మికులు కర్షకులు కలిసి విజయవంతం చేయాలని కోరారు. గతంలో రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీకి బుద్ధి చెప్పే లాగా రైతులందరూ ఐక్యంగా ఉద్యమించి మోడీ మెడలు వంచిన విషయాన్ని స్ఫూర్తిగా తీసుకొని పదార్థానికి జరిగే సమ్మెలో కార్మికులు పాల్గొనాలని కోరారు. కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతూ కార్మిక చట్టాలను దొంగలకు తొక్కి బిజెపి ప్రభుత్వానికి గద్దె దింపితినే కార్మికులకు భవిష్యత్తు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఎంతోమంది కార్మికులు ప్రాణాలు త్యాగం చేసి సాధించుకున్న 8 గంటల పని విధానం కూడా బిజెపి సర్కార్ కాలరాయాలని చూస్తుందని భవిష్యత్తులో బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేసేందుకు సిఐటియు సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి అధ్యక్షత వహించగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు గద్దం స్వామి సిఐటియు నాయకులు ఎర్రంశెట్టి వెంకట రామారావు బండారు శరత్ బాబు సంతోష్ కుమార్ మహిళా సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి సీతాలక్ష్మి ఉస్తేల జ్యోతి గిరిజన సంఘం నాయకులు కుంజా శ్రీను సిఐటియు నాయకులు నాగరాజు రాయల రాములు అజయ్ కుమార్ రామకృష్ణ రవి విద్య కుమారి రాము కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొరడా శ్రీనివాసరావు ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి భూపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వంత ఖర్చులతో సి.సి. కెమెరాల ఎర్పాటు చేసిన కౌన్సిలర్

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జనవరి 31, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో కౌన్సిలర్ పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి ఆధ్వర్యంలో 10 కెమెరాలు సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు.ఈ కెమెరాల ప్రారంభోత్సవానికి సుల్తానాబాద్ సి.ఐ. కర్రె జగదీశ్ హజరయ్యారు.ఈ సందర్భంగా సి.ఐ. మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో నేరాలు పూర్తి స్థాయిలో అదుపులో ఉంటాయని అన్నారు.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని వీధుల్లో అపరిచిత వ్యక్తుల సంచారం తో పాటు వారిని గుర్తు పట్టే వీలుంటుందని అన్నారు.ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వీధుల్లోకెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వీధుల్లో కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేస్తామని,ఈ కెమెరాలను పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. విజేందర్, ముత్యాల రవీందర్, కుమార్ కిషోర్, శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, మియాపురం శ్రీనివాస్,ఎం.డి ముస్తఫా ,బండి సంపత్, బైరగొని బక్కయ్య గౌడ్, బండారి కమలాకర్, చకిలం అశోక్ కుమార్, కొమురవెల్లి ప్రసాద్,ఎం.డి అజారుద్దీన్, నూగురి వెంకటేశ్వర్లు, వేముల కిరణ్, అంతటి సంతోష్ కుమార్, ఆరెపెల్లి సర్వేశ్, మీరా హుస్సేన్, కాలనీవాసులు,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్..




**ఖమ్మం/తల్లాడ జనవరి 31 (అక్షరంన్యూస్):** తల్లాడలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు బుధవారం తల్లాడకు వచ్చిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ స్థానిక ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ వైద్యులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి రోగులకు కావలసిన సదుపాయాలను ప్రభుత్వపరంగా కల్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను వైద్యులు శాలువాలు పూలమాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, ప్రాథమిక వైద్యులు డాక్టర్ రత్న మనోహర్, సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, సిహెచ్ఓ భాస్కర్ , హెడ్ నర్స్ కళావతి, రాజేశ్వరి, కృష్ణ, అమృత రావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాకూర్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 31/అక్షరం న్యూస్:** రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ బుధవారం పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు.ఆరవ డివిజన్ సప్తగిరి కాలనీ లో పట్టణ ప్రగతి నిధులు రూ. 45.00 లక్షలతో సి సి రోడ్డు, తొమ్మిదవ డివిజన్ జనగామ లో పట్టణ ప్రగతినిధులు రూ 20.00 లక్షలతో సి.సి రోడ్డు,రూ15.00 లక్షల సిడిపి నిధులతో రెండు సామాజిక భవనాలు,రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రహరీ నిర్మాణ పనులకు శంఖు స్థాపన చేశారు.వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో కార్పొరేటర్లు కాల్వ స్వరూప,జనగామ కవితా సరోజినీ ,మహంకాళి స్వామి,ముస్తాఫా,వేగోలపు రమాదేవి శ్రీనివాస్,ధాతు శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ సి హెచ్ నాగేశ్వర్,ఎస్.ఇ.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## పాల బిల్లులు చెల్లించాలని పాడి రైతులు నిరసన...

**- బిల్లు చెల్లింపులో జాప్యం...**
**- లోన్ ఈఎంఐ లు కట్టలేకపోతున్నామని ఆవేదన...**
**- అధికారులు స్పందించి సకాలంలో బిల్లు చెల్లించాలని వేడుకోలు...**



**బచ్చన్నపేట/ జనవరి 31/ అక్షరం న్యూస్:** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లిలో ఉంటది సిద్దేశ్వర విజయ పాలకేంద్రం ఎదుట పాల బిల్లులు సకాలంలో చెల్లించడం లేదని పాడి రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎడబోయిన రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... పాల కేంద్రానికి సరైన సమయంలో రైతులకు అవసరమయ్యే దాన బస్తాలు రావడంలేదని, పాల బిల్లులు సకాలంలో చెల్లించడం లేదని తెలిపారు. రైతులకు పాల బిల్లులు సకాలంలో అందక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. పాలకేంద్రం తరఫున బ్యాంకు అనుసంధానంతో పశువుల కొనుగోలు కొరకు లోన్ తీసుకోవడం వలన నెల నెల చెల్లించలేకపోతున్నామని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాల బిల్లు పడకపోవడంపై ఎవరిని అడగాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. లీటరుకు నాలుగు రూపాయలు ఇచ్చే ఇన్సెంటివ్ డబ్బులు రావడం లేదని తెలిపారు. పాల కేంద్రంలో పాలు పోయడం వెళ్లిపోవడం పాడి రైతుల దినచర్యగా మారిపోయిందని రైతులు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. సంబంధిత అధికారులు సకాలంలో పాల బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పాడి రైతుల కోరారు. ఈ కార్యక్రమంలో మల్లవరం శ్రీనాథ్ రెడ్డి, బైరగోని ఆంజనేయులు గౌడ్, బద్దిపడగ వేణు, మల్లవరం ఎల్లారెడ్డి, చల్ల అనిల్ రెడ్డి, బందెల రాజు, చల్ల యాకం రెడ్డి, అంజిరెడ్డి, చొప్పరి కృష్ణ, యాకయ్య, రాజు గౌడ్, దామెర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ల్యాప్టాప్ అందించడం సంతోషకరం..

**- లయన్స్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపామురళీకృష్ణ..**




**ఖమ్మం/ వైరా జనవరి 31 (అక్షరంన్యూస్):** సమాజంలో వెనకబడిన వర్గాలను ఆదుకోవడం, వారి విద్యకు కావాల్సిన వసతులను సమకూర్చటం అభినందనీయమని లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. బుధవారం గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి అధ్వర్యంలో
బిటెక్ చదువుతున్న వైరా కు చెందిన పానుగంటి శశీ కిరణ్ కు 6 వార్డ్ కౌన్సిలర్ లయన్ లగడపాటి లక్ష్మీరాజ్యం, ప్రభాకరరావు లయన్స్ విద్య ట్రస్ట్ ఆర్థిక సహాయంతో లాప్టాప్ అందించారు. ఈ సందర్భంగా లయన్స్ విద్య ట్రస్ట్ చైర్మన్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులకు లాప్టాప్ అందించినట్లు తెలిపారు. ఈ
సందర్భంగా దాతలు లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, రీజనల్ చైర్మన్ లగడపాటి ప్రభాకరరావు , గంగవరపు కిషన్ ,జల పుల్లారావు, జల మహాలక్ష్మి , గోపి పాల్గొన్నారు.

## హరిపురం గ్రామంలో కంటి పరీక్ష కార్యక్రమం




**ఓదెల/ పెద్దపల్లి జనవరి 31(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ గుండేటి మధు ప్రియ మిత్రుడు డాక్టర్ నవాజ్ సహాయంతో నక్షత్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి కంటి పరీక్ష నిర్వహించి తగిన మందులు ఇవ్వడం జరిగిందని సర్పంచ్ మధు యాదవ్ అన్నారు

## ఆనంద నిలయంలో వృద్ధులు- పిల్లలకు భోజనం నగదు విరాళం

- న్యూజిలాండ్ దంపతులు సంకీర్తరెడ్డి మౌనిక సహాయం




**మంచిర్యాలబ్యూరో జనవరి31(అక్షరం న్యూస్):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆనంద నిలయంలొని వృద్ధులు,పిల్లలకు బుధవారం మంచిర్యాల పట్టణంలోని రెడ్డి కాలనీ వాస్తవ్యులు గోనె మోహన్ రెడ్డి మణిమాల దంపతుల కుమారుడు సంకీర్తరెడ్డి మౌనిక సహకారంతో భోజనాలు సమకూర్చారు.ఆ క్రమంలో చూస్తే..సంకీర్తరేడ్డి మౌనికలు న్యూజిలాండ్ లో నివసిస్తున్నా దృష్ట్యా వాళ్ళ యొక్క సహకారంతో ఆరోజు సంబంధిత ఆశ్రమంలోని వృద్ధులకు వృద్ధులు-పిల్లలకు మధ్యాహ్న భోజన సదుపాయంతో పాటు 5000 రూపాయల నగదును విరాళంగా అందజేశారు.ఆ కార్యక్రమంలో రెడ్ క్రాస్ స్టేట్ పాట్రాన్ మెంబర్ వి.మధుసూదన్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ రెడ్డి,చందూరి మహేందర్,రెడ్డి పరివార్ సభ్యులు మన్మధ రెడ్డి,స్వరూప రాణి,భాగ్యలక్ష్మి,కళావతి,ఆశ్రమ నిర్వాహకులు సదానందం,తిరుమ,తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 31 (అక్షరం న్యూస్):** అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తకొండ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొత్తకొండ గ్రామానికి చెందిన రాచకొండ రాజు (40) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో మానసికంగా బాధపడుతున్నాడు. ఆరోగ్య సమస్యలతో మనస్తాపం చెంది జనవరి 25న ఇంట్లో ఎవరూ లేని సమయంలో నిద్ర మాత్రలు వేసుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు వెంటనే స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకువెళ్లాలని వైద్యులు సూచించారు. కాగా హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుని భార్య సబిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు.

## అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ...



**ఖమ్మం వైరా జనవరి 31 (అక్షరంన్యూస్):** ఏనుకూరు మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి గుడిలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గెలుపు కోసం మొక్కుకున్న తుళ్లూరి నవీన్ మొక్కును శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తో కలిసి బుధవారం తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, సొసైటీ డైరెక్టర్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ యముల కృష్ణ ప్రసాద్, వైస్ ఎంపీపీ పాశం వెంకటేశ్వర్లు, సర్పంచ్ బండ రాంబాబు, ఎంపీటీసీ లచ్చిరాం, అప్పి కంట్ల నాగేశ్వరరావు, గిద్దగిరి సత్యనారాయణ, మాలోత్ నరసింహారావు, ఏనుకూరు యూత్ అధ్యక్షులు సాయి రోహిత్, ఐఎన్ టియు సి మండల అధ్యక్షుడు మహేష్, రేగళ్ల వెంకటేష్, మల్లేష్, ఇరప రవి, సనప సీతరాములు, కలిసి పాల్గొని దర్శించుకున్నారు.

## రెబ్బవరంలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం...



**ఖమ్మం/ వైరా జనవరి 31 (అక్షరంన్యూస్):** వైరా మండలం రెబ్బవరం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం ను బుధవారం గ్రామ సర్పంచ్ సాదం రామారావు మరియు పాలకమండలి సభ్యులు తో కలిసి ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ భవనం సర్పంచుల సర్పంచ్ పాలకవర్గం పదవీకాలం చివరి రోజున ప్రారంభోత్సవం చేశారు.అనంతరం సర్పంచ్ రామారావు దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు గ్రహీతను సన్మానించిన పాకాల.



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 31/ అక్షరం న్యూస్ : బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డును తీసుకున్న భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం. దేవదాస్ ను ప్రముఖ ఐటీసీపీఎస్ పీడీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ ఘనంగా సన్మానించారు. బుధవారం కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ను ఆయన శ్యాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ..గిరి బిడ్డల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రిన్సిపల్ దేవదాసును ఆయన అభినందించారు. ప్రిన్సిపాల్ చేస్తున్న సేవలను తాము ప్రత్యక్షంగా చూస్తున్నామని ఇటువంటి ప్రిన్సిపాల్ దొరకటం గిరి బిడ్డల అదృష్టం అన్నారు. ఎంతోమందిని ఇంజనీర్లుగా, డాక్టర్లుగా తీర్చిదిద్దిన ఘనత ప్రిన్సిపల్ దేవదాస్ కే దక్కిందన్నారు. మునుముందు మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రొటేరియన్, టిడిపి నాయకులు ఎస్.కె అజీమ్, వైస్ ప్రిన్సిపాల్ సి.బసవకుమారి, సీనియర్ లెక్చరర్స్ కె.జ్యోత్స్న, పి వసంత కుమారి, ఆర్ శారద, కె.అరుణ కుమారి, కె.దేవన్ బాబు, జగన్మోహిని, జివిఎల్, రాంబాబు,టీవి బాలయోగి, సీనియర్ అసిస్టెంట్ ఎస్.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు





# వేములవాడ టెంపుల్ డెవలప్ మెంట్ అథారిటీ సమీక్ష సమావేశం...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 31 (అక్షరం న్యూస్):** బుధవారం హైదరాబాద్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి శేషాద్రి, హెచ్ఎండిఏ కమిషనర్ దాన కిషోర్, విటిడిఏ వైస్ చైర్మన్ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,అడిషనల్ కలెక్టర్ పి గౌతమి, దేవాదాయ కమిషనర్ అనిల్ కుమార్,శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో డి కృష్ణాప్రసాద్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అవినాష్. సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.

**ఆలయంలో జరుగుతున్న పనులపై పవర్ ప్రజెంటేషన్...**

- వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థాన అభివృద్ధి,బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి నమూనాలను, పార్కింగ్ స్థలంలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను, శివార్చన మండప నిర్మాణలపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా వీటీడీఏ వైస్ చైర్మన్ అనురాగ్ జయంతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వివరించారు..

**ఆలయ అభివృద్ధి కి నిధులు విడుదల..**

- గతంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థాన అభివృద్ధికై హెచ్ఎండిఏ సాఫ్ట్ లోన్ ద్వారా మంజూరు కాబడి నిలిచిపోయిన 20 కోట్ల నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు..
- హెచ్ఎండిఏ సాఫ్ట్ లోన్ నిధుల ద్వారా జరుగుతున్న బద్దిపోచమ్మ ఆలయ అభివృద్ధి, శివార్చన మండప నిర్మాణం, గుడి చెరువు సుందరికరణ,నటరాజ విగ్రహ ఏర్పాటు,పార్కు నిర్మాణ పనుల్లో వేగవంతం పెంచాలన్నారు.
- బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధితో పాటు పార్కింగ్ స్థలాల్లో టూరిజం శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల్లో వేగవంతం పెంచి సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు..

**రోడ్డు విస్తరణ ప్రత్యేక ప్రణాళిక..**

- వేములవాడ పట్టణ ప్రజ లతో పాటు రాజన్న భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తీర్చేలా వేములవాడ మూలవాగు బ్రిడ్జి తో పాటు బ్రిడ్జి నుండి 800 మీటర్లు వరకు రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని సూచించారు..
- రోడ్డు విస్తరణతో పాటు మూలవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన 35 కోట్ల నిధులను త్వరలో విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు..

**గుడి చెరువు ప్రక్షాళన..**

- గుడి చెరువులోకి వివిధ కాలువల ద్వారా మురికి నీరు చేరకుండా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు..
- నూతన కాలువ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు..
- నూతన మురుగు కాలువ నిర్మాణానికి ఎస్ టి ఎఫ్ నిధుల విడుదల చేయాలని, మురుగు నీటిని ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా నీరు శుద్ధి చేయాలని తెలిపారు..
- ప్రస్తుతం గుడి చెరువు విస్తీర్ణం,పార్కింగ్ స్థల వివరాలు అడిగి తెలుసుకున్నారు..

అడగగానే నూతన మురుగు కాలువల నిర్మాణానికి ఎస్ టి ఎఫ్ నిధులు మంజూరు చేసిన, వీటీడీఏ సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

# సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్ల పరిశీలన





**- తుమ్మ పొదలను తొలగించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**
**- భక్తులకు ఇబ్బందులు కలగకుండా త్వరగా పనులు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశం**

**జ్యోతి నగర్ జనవరి 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సమ్మక్క సారమ్మ జాతర గడువు సమీపిస్తున్న నేపథ్యంలో బుధవారం గోదావరి వద్ద సమ్మక్క సారమ్మ జాతర ఏర్పాట్లను రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమ్మక్క సారమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని అన్నారు. పూర్తిగా చెత్తచెదారంతో ఉన్న ఈ ప్రాంతాన్ని క్లిన్ చేయాలని అన్నారు. లక్షల మంది భక్తులు రానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గారిని సింగరేణి జిఎం ని, సీ అండ్ ఎండీనీ కోరారు. అంతకు ముందు బ్లేడ్ ట్రాక్ట ర్ తో ఎమ్మెల్యే రాజ్ కుమార్ స్వయంగా జెసిబి నడిపి మట్టి కుప్పలను లెవెల్ చేసి తుమ్మలను పొదలను తొలగించారు.

# ఖమ్మం డిసిసిబి చైర్మన్ పదవి మల్లిబాబుయాదవ్‌కి ఇవ్వాలి..

**- కూసుమంచి మండల యాదవ సంఘం, జిల్లా బీసీ సంఘాల డిమాండ్...**



**ఖమ్మం/ తల్లాడ జనవరి 31 (అక్షరంన్యూస్):** కూసుమంచి మండల లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఖమ్మం జిల్లా యాదవ సంఘం, బీసీ సంఘాల నాయకులు వీరభద్రం యాదవ్, పల్లెబోయిన శ్రీనివాస్ యాదవ్ బాలినేని శ్రీశైలం యాదవ్ చెన్ను వెంకటరమణ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయ అనిశ్చితి కారణంగా డిసిసిబి చైర్మన్ పదవి కూరాకుల నాగభూషణం కోల్పోవడం దురదృష్టకరమని, ఖమ్మం జిల్లా అగ్రకుల రాజకీయ చదరంగంలో ఎటు చూసినా బలి అయ్యేది బీసీ సంఘాలేనని, ఆ డిసిసిబి చైర్మన్ పదవిని 15 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా డిసిసిబి డైరెక్టర్, గా కొనసాగుతూ ఉన్న మల్లి బాబు యాదవ్ దాదాపు 25 సంవత్సరాల పాటు గా జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ అధ్యక్షులు,గా కామేపల్లి మాజీ జెడ్పిటిసిగా, ఇల్లందు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా గొర్రెల పెంపకం దారుల స్టేట్ డైరెక్టర్ గా మచ్చలేని రాజకీయ నాయకుడిగా పని చేసిన మేకల మల్లిబాబు యాదవ్ కు కేటాయించాలని కూసుమంచి మండల ఖమ్మం జిల్లా యాదవ సంఘం, గొర్రెల పెంపకం దారుల సంఘం, పలు బీసీ సంఘాల బాధ్యులు డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో దాదాపు మూడు లక్షల ఓటు బ్యాంకు ఉన్న యాదవులకు జిల్లా రాజకీయాల్లో ఏనాడు పెద్ద పదవి ఇవ్వలేదని, ఇచ్చిన డిసిసిబి చైర్మన్ పదవి కూడా మధ్యలోనే ఆగిపోయిందని, తిరిగి యాదవులకే కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వ రథసారథులు మల్లు భట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వీరభద్రం యాదవ్,ద శ్రీశైలం యాదవ్, చెన్ను వెంకట రమణ యాదవ్, పల్లెబోయిన శ్రీనివాస్, సురేష్, గురవయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్షనారసింహ సాలగ్రామమూర్తి....

**- భక్తుల రాకతో జనసంద్రమైన సాలగ్రామ ఆశ్రమం.....**
**- కల్పవృక్ష నారసింహస్వామి లీలలు అమోఘం....**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 31 /అక్షరం న్యూస్ :** భద్రాద్రి దివ్య క్షేత్రంలో ఎన్నో లీలలు చూపుతున్న సాక్షాత్తు లక్ష్మీనృసింహుడు ప్రసాధించిన కల్ప వృక్ష నారసింహసాల గ్రామ మూర్తిని ప్రతి నిత్యం వందల సంఖ్యలో భక్తులు దర్శించి ముడుపులు చెల్లించి మొక్కులు తీర్చుకుంటున్నారు. ఇక్కడ ముడుపు కడితే ఎటువంటి కోరికైనా నెరవేరుతుందని భక్తుల విశ్వాసం.మేడారం జాతరకి వెళ్లే భక్తులు సైతం ముందుగా కల్ప వృక్ష నరసింహ సాలగ్రామ మూర్తిని దర్శించి ముడుపులు చెల్లించి మేడారం ప్రయాణమవుతున్నారని అంతేకాకుండా ఇక్కడ స్వామివారికి ముడుపు కట్టిన అనతి కాలంలోనే ఎంతోమంది జీవితాలలో మార్పులు వచ్చాయని, ఇక్కడ కొలువై ఉన్న నృసింహస్వామి భక్తుల పాలిట కొంగుబంగారంగా మహిమలు చూపుతున్నారని అందుకే వివిధ ప్రాంతాల నుండి భక్తులు ప్రతి నిత్యం స్వామివారిని దర్శనం చేసుకుంటూ ముడుపులు చెల్లిస్తున్నారని ఆశ్రమ నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి అన్నారు. దర్శనం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్న ప్రసాదాన్ని శ్రీనృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో అందిస్తున్నామని ప్రతినిత్యం భద్రాద్రి దివ్య క్షేత్రానికి వస్తున్న భక్తులు రామ దర్శనంతో పాటుగా కల్పవృక్షనారసింహ స్వామిని దర్శించి తరిస్తున్నారని అన్నారు.